విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :156 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 23 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు

- ఎంత వరకైనా పోరాడదాం: జగన్
- వైసీపీ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ భేటీ
- స్థానిక ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో చర్చ
- చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపణ



అమరావతి

వైసీపీ అధినేత జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అక్రమాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "చంద్రబాబు వ్యవస్థీకృతంగా, ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నవారే హింసకు పాల్పడటం ఎక్కడా చూసి ఉండం. పోలీసులను వాడుకుని ఈ దారుణాలన్నీ చంద్రబాబు చేయిస్తున్నారు" వివరాలు 2లో..



## 2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు

- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు
- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదు
- త్వరలో పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్‌ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

## సెమీకండక్టర్ల తయారీకి ప్రత్యేక ప్రాధాన్యం



- పాత ఒప్పందాలను వేగవంతం చేయాలి: సీఎం చంద్రబాబు
- కాగితాలపై ఒప్పందాలు కాదు.. క్షేత్రస్థాయిలో పెట్టుబడులు రావాలి
- పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు
- సెమీకండక్టర్ల తయారీకి అనుకూల వ్యవస్థ అభివృద్ధి చేయాలి
- పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, రైల్వే కనెక్టివిటీకి ప్రాధాన్యం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలను వేగంగా కార్యరూపంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెట్టుబడిదారులతో చేసుకున్న ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, పరిశ్రమల స్థాపనకు దారితీయాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు ఉపాధి అవకాశాలను పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రతిపాదనలు, ఇప్పటికే కుదిరిన ఒప్పందాల అమలు, వివిధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి వివరాలు 2లో..

## మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం గర్వంగా ఉంది

- ప్రధాని నరేంద్ర మోదీపై పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రసంశల జల్లు
- ఆయన తన స్నేహితుడని చెప్పుకోవడం గర్వంగా ఉందని తెలిపారు.
- వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు
- భారత్ వంటి శక్తివంతమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచకోవడం గర్వకారణం





## ఈ పాపంలో ఎందుకు భాగమయ్యారు

- విరాళాల చోరీపై మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఆరోపణలు
- రామాలయ విరాళాల చోరీ జరిగి ఇన్ని రోజులు గడిచినా ఆ విషయంపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు
- కోట్ల మందినుంచి సేకరించిన వేలకోట్ల రూపాయల విరాళాలు లూటీ అయ్యాయి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్
- విచారణ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు



## మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు ధరల పరిమితి

- తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం
- తమిళనాడులో మంత్రులు, ఎమ్మెల్యేల అధికారిక వాహనాలపై ధరల పరిమితి
- మంత్రులకు రూ. 26 లక్షలు, ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షలుగా గరిష్ఠ ధర
- పదవి కోల్పోతే వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలన్న నిబంధన
- ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ పోర్టల్ ద్వారానే కొనుగోలు చేయాలన్న ప్రభుత్వం
- ఏటా వాహనాల కొనుగోలు ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు అవకాశం

## ఏపీలో పరిషత్ నామినేషన్ల వేళ రణరంగం



- పలుచోట్ల ఘర్షణలు, గాల్లోకి కాల్పులు
- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు
- కడప జిల్లా నందలూరులో టీడీపీ వర్గాల మధ్య రాళ్లదాడి, గాల్లోకి కాల్పులు
- కనిగిరి, యర్రగొండపాలెంలో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ
- శాంతిభద్రతల దృష్ట్యా కడపలో పలువురు వైసీపీ నేతల అరెస్ట్
- ఘర్షణల్లో వాహనాలకు నిప్పు, పలుచోట్ల పోలీసుల లాఠీఛార్జ్

అమరావతి

రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హింసాత్మకంగా మారింది. గురువారం పలు జిల్లాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, మరికొన్ని చోట్ల అంతర్గత వర్గపోరు భగ్గుమంది. రాళ్ల దాడులు, వాహనాలకు నిప్పు పెట్టడం, గాల్లోకి కాల్పులు జరపడంతో పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళితే, కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని నందలూరులో పరిస్థితి అదుపుతప్పింది. టీడీపీలోని రెండు వివరాలు 2లో..

## మున్సిపల్ ఎన్నికల రీ షెడ్యూల్




- ఏపీలో 100 పట్టణ స్థానిక సంస్థలకు నవంబరు 1న ఎన్నికలు..
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈసీ నిర్ణయం
- ఆంధ్రప్రదేశ్‌లో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నవంబర్ 1న పోలింగ్, 3వ తేదీన ఓట్ల లెక్కింపు
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం నిర్ణయం
- కడప, తిరుపతి సహా నాలుగు చోట్ల తిరిగి నామినేషన్లకు అవకాశం



## మచ్చర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయండి

- ప్రధాని మోదీకి నెతన్యాహు ఆహ్వానం
- ప్రధాని మోదీతో ఫోన్‌లో ఇజ్రాయెల్ ప్రధాని మాట్లాడారు
- కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో జ్యోతిని వెలిగించాలని కోరారు.

## ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు

- భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు
- ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు
- 2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
- భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
- వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
- నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి



# సెమీకండక్టర్ల తయారీకి ప్రత్యేక ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి



కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి 22వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర కీలక రంగాలకు సంబంధించిన పెట్టుబడి ప్రతిపాద నలను సమీక్షించారు. గతంలో కుదిరిన ఒప్పందాల ప్రస్తుత పరిస్థితి, ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు.

**714 ఒప్పందాల్లో 519 ప్రాజెక్టులపై కార్యాచరణ**

గత ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న 714 ఒప్పందాలకు సంబంధించి 519 ప్రాజెక్టులపై కార్యాచరణ ప్రారంభమైనట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ వివరాలపై స్పందించిన చంద్రబాబు, ప్రాజెక్టులు ప్రారంభ దశలోనే నిలిచిపోకుండా తదుపరి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, మౌలిక సదుపాయాలు, ఇతర సహకారాన్ని నిర్ణీత సమయం లో అందించాలని స్పష్టం చేశారు. ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పెట్టుబడుల అమలుకు అడ్డంకిగా ఉన్న అంశాలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. పెట్టుబడుల ప్రకటనలకు, వాస్తవంగా ఏర్పాటయ్యే పరిశ్రమలకు మధ్య అంతరం తగ్గేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**సెమీకండక్టర్ల తయారీకి ప్రత్యేక ప్రాధాన్యం**

భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకంగా మారనున్న సెమీకండక్టర్ల తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ రంగానికి అవసరమైన పారిశ్రామిక వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పాటు, అనుబంధ పరిశ్రమలు, సాంకేతిక నైపుణ్యాలు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని తెలిపారు. సెమీకండక్టర్ల తయారీ రంగం అభివృద్ధి చెందితే ఎలక్ట్రానిక్స్, సాంకేతిక పరిశ్రమలు, అనుబంధ సేవలకు కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు సూచించారు. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేలా పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాలు, అనుమతుల ప్రక్రియలను సమర్థంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.

**మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే రవాణా, సరకు రవాణా, పారిశ్రామిక అనుసంధాన సదుపాయాలు మెరుగుపడాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులు, రైల్వే కనెక్టివిటీని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానించాలని సూచించారు. పరిశ్రమలకు అవసర మైన ముడిసరుకు సరఫరా, ఉత్పత్తుల రవాణా, మార్కెట్లకు చేరుకోవడం వంటి అంశాల్లో మెరుగైన కనెక్టివిటీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పారిశ్రామిక కారిడార్లు, రవాణా మార్గాలు సమర్థంగా అనుసంధానమైతే పెట్టుబడిదారులకు వ్యయాలు తగ్గడంతో పాటు వ్యాపార కార్యకలాపాలు వేగవంతమయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**అన్ని రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం**

పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించారు. రాష్ట్రానికి విభిన్న రంగాల్లో పెట్టుబడులు తీసుకురావడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. పర్యాటక రంగంలో కొత్త ప్రాజెక్టులు, ఐటీ రంగంలో విస్తరణ, ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక వనరులకు విలువ పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటైతే రైతులకు మార్కెట్ అవకాశాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరిగే వీలుంది.

**పెట్టుబడిదారులకు శాఖల సమన్వయంతో సహకారం**

పెట్టుబడుల ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేందుకు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అవసరమని సీఎం స్పష్టం చేశారు. అనుమతుల మంజూరు, భూముల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో అనవసర జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, పి. నారాయణ, కందుల దుర్గేశ్ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. సంబంధిత శాఖల అధికారులు పెట్టుబడి ప్రతిపాదనలు, ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన అంశాలను సమావేశంలో వివరించారు.

**పెట్టుబడులే అభివృద్ధికి చోదకశక్తి**

రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటవడం, ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులు విస్తరించడం ద్వారా ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. పెట్టుబడులు పెరిగితే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు ఏర్పడటంతో పాటు స్థానిక వ్యాపారాలు, సేవారంగాలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. గతంలో కుదిరిన ఒప్పందాలను వేగంగా అమలు చేయడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, ప్రాజెక్టులను ఉత్పత్తి దశకు చేర్చడమే లక్ష్యంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సిక్కోలులో విచిత్రం...
# టీడీపీ అభ్యర్థే..వైసీపీ మేయర్



**శ్రీకాకుళం :** శ్రీకాకుళం టీడీపీ నేత గుండా లక్ష్మి దేవి పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెకు గత ఎన్నికల్లో టిక్కెట్ నిరాకరించారు. కూటమి ప్రభుత్వంలో తను ఆశించిన ప్రాధాన్యత దక్కకపోవడం, పొత్తులో భాగంగా మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో అసంతృప్తికి గురయ్యారు. అదే సమయంలో వైసీపీ నుంచి ఆమెకు మేయర్ ఆఫర్ వచ్చింది. మేయర్ టిక్కెట్ ఇస్తామని ఆశపెట్టడంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు.సుమారు 40 ఏళ్ల పాటు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయకత్వం వరకు టీడీపీ అభివృద్ధి కోసం తన కుటుంబం అంకితమై పనిచేసిందని, అలాంటి పార్టీని ఇప్పుడు వీడాల్సి రావడం ఎంతో బాధగా ఉందని గుండ లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త, దివంగత మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అడుగుజాడల్లో నడుస్తూ శ్రీకాకుళంలో పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన తనకు, కీలకమైన సమయంలో తగిన గుర్తింపు లభించలేదని ఆమె వాపోయారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన తమను కాదంటూ స్థానికంగా కొందరు వ్యూహాత్మకంగా అణగదొక్కాలని చూశారని, ఈ అవమానాల భారాన్ని మోయలేకే పార్టీ వీడేందుకు సిద్ధమయ్యామని ఆమె తన సన్నిహితులు, అనుచరుల వద్ద ఆవేదన వెళ్లగక్కినట్లు తెలుస్తోంది.శ్రీకాకుళం మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు రంగంలోకి దిగి గుండ లక్ష్మీదేవిని పార్టీలోకి ఆహ్వానించడంతో పాటు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఆమెను బరిలో దింపేందుకు రంగం సిద్ధం చేశారు. నగరంలో గుండ కుటుంబానికి ఉన్న బలమైన పట్టును, సామాజికవర్గ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల ఖర్చంతా పార్టీయే భరిస్తుందని హామీ ఇవ్వడంతో.. గుండ లక్ష్మీదేవి వైసీపీ కండువా కప్పుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. త్వరలోనే ఆమె తన అనుచరులతో విస్తృత సమావేశం నిర్వహించి అధికారికంగా ఫ్యాన్ పార్టీ గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది.

**విజయనగరంలో దెబ్బకు సిక్కోలులో రివెంజ్**

స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట ఉత్తరాంధ్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనును తమ పార్టీలో చేర్చుకోవడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి టీడీపీ షాకిచ్చింది. మజ్జి శ్రీను పార్టీ మారడం విజయనగరం జిల్లాలో వైసీపీకి గట్టి షాక్ అని చెప్పొచ్చు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఆయనకు అనుచరగణం ఉంది. మజ్జి శ్రీనుతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా టీడీపీలోకి వెళ్లారు. 2019 ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో జగన్ పార్టీ క్లీన్‌స్వీప్ చేయడంలో ఈయన కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరగానే ఆయనకు అరకు లోక్ సభ టీడీపీ అబ్జర్వర్‌గా బాధ్యతలు అప్పగించారు.మజ్జి శ్రీనును చేర్చుకోవడం ద్వారా విజయనగరం జిల్లాలో వైసీపీని టీడీపీ దెబ్బకొడితే.. గుండ ఫ్యామిలీని తమవైపు తిప్పుకోవడం ద్వారా తెలుగుదేశం పార్టీకి శ్రీకాకుళంలో రివర్స్ షాక్ ఇవ్వడానికి వైసీపీ రెడీ అవుతోంది.శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి టీడీపీకి రాజీనామా చేసి.. వైసీపీలో చేరబోతున్నారు. తెలుగు దేశం పార్టీతో గుండ ఫ్యామిలీకి 40 ఏళ్ల అనుబంధం ఉంది. 1982లో ఎన్టీఆర్ ఆహ్వానం మేరకు ఆమె భర్త గుండ అప్పల సూర్యనారాయణ టీడీపీలో చేరారు. అప్పల సూర్యనారాయణ వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మంత్రిగానూ పని చేశారు. 1985, 1989, 1994, 1999ల్లో ఆయన శ్రీకాకుళం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2004, 2009 ఎన్నికల్లో ధర్మాన ప్రసాద రావు చేతిలో ఆయన ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో అప్పల సూర్యనారాయణ సతీమణి లక్ష్మీదేవి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో ఆమె ఓటమిపాలవగా.. 2024 ఎన్నికల్లో ఆమెకు టికెట్ కేటాయించలేదు. అప్పల సూర్యనారాయణ అనుచరుడిగా వ్యవహరించిన గోండు శంకర్‌కు టీడీపీ టికెట్ దక్కగా, ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు.2026 జనవరి 12న అప్పల సూర్యనారాయణ కన్నుమూశారు. శ్రీకాకుళంలో రెండు చోట్ల ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని తన కుమారులు చంద్రబాబు నాయుణ్ని కలిసి కోరారని.. పార్టీ అధినేత అంగీకరించినా, విగ్రహం ఏర్పాటు చేయనీయలేదని లక్ష్మీదేవి వాపోయారు. 40 ఏళ్లుగా పార్టీలో ఉంటున్న తమను అవమానాలకు గురి చేస్తున్నారని, తట్టుకోలేకే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆమె ప్రకటించారు.గుండ లక్ష్మీదేవి తన అనుచరులతో కలిసి వైఎస్సార్సీపీలో చేరబోతున్నారని ధర్మాన ప్రసాద రావు ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు. 50 వేల మంది అనుచరులతో ఆమె వైసీపీలోకి రాబోతున్నారన్నారు. గుండ లక్ష్మీదేవి ధర్మాన బ్రదర్స్‌కు వరుసకు సోదరి అవుతారు. టీడీపీలో గుండ ఫ్యామిలీ అసంతృప్తితో ఉన్న విషయాన్ని గమనించిన ధర్మాన ఆమెను వైసీపీలోకి ఆహ్వానించారని తెలుస్తోంది. గుండ లక్ష్మీదేవి వైసీపీలో చేరితే ఆమెకు మేయర్ టికెట్ ఇస్తామని.. ఖర్చు మొత్తం తామే భరిస్తామని ధర్మాన హామీ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కోర్టు కేసు కారణంగా శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడు జరగడం లేదు. అంతేకాదు 2029 ఎన్నికల్లో ఆమె చిన్నకుమారుడు గుండ విశ్వనాథ్‌కు శ్రీకాకుళం ఎంపీ టికెట్ కూడా ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.

శ్రీకాకుళం మేయర్ రేసులో వైసీపీ తరఫున గుండ లక్ష్మీదేవి నిలబడితే.. కూటమి అభ్యర్థికి గట్టిపోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళంలో గుండ ఫ్యామిలీకి మంచి పట్టు ఉంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల్లో భాగంగా శ్రీకాకుళం మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. టీడీపీ ఓటు బ్యాంక్ పూర్తిగా జనసేనకు బదిలీ అవుతుందా అనేది ఒక ప్రశ్న. అలాగే గుండ లక్ష్మీదేవి వెంట ఆమె అనుచరగణం కూడా పార్టీ మారితే.. టీడీపీ ఓటు బ్యాంకుకు కూడా గండిపడుతుంది. ఈ రెండూ జనసేన అభ్యర్థికి పడే ఓట్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది.అంటే విజయనగరంలో వైసీపీకి టీడీపీ షాకిస్తే.. జగన్ పార్టీ దానికి శ్రీకాకుళం బదులు తీర్చుకోనుందన్నమాట. ఈ రెండు పార్టీల వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ఉత్తరాంధ్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అయితే ఈ పరిణామాలు శ్రీకాకుళం మేయర్‌గా పోటీ చేయనున్న జనసేనను టెన్షన్ పెట్టే అవకాశం ఉంది.

## ఏపీలో పరిషత్ నామినేషన్ల వేళ రణరంగం..

-మొదటిపేజీ తరువాయి

వర్గాలు తమ అభ్యర్థులే నామినేషన్ వేయాలని పట్టుబట్టడంతో వివాదం చెలరేగింది. టీడీపీ అధికార ప్రతినిధి బాలసుబ్రమణ్యం, మరో నేత విజయసాగర్ వర్గీయుల మధ్య మొదలైన వాగ్వాదం తీవ్ర ఘర్షణకు, రాళ్ల దాడికి దారితీసింది. ఈ ఘటనలో ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఆగ్రహంతో ఓ కారుకు నిప్పు పెట్టారు. ఈ క్రమంలో బాలసుబ్రమణ్యం గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరపడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. మరోవైపు, మార్కాపురం జిల్లా కనిగిరిలో నామినేషన్ల కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరినే అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేయడంతో వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పోలీసులతో వాగ్వాదానికి దిగి, వారిపై దాడికి యత్నించడంతో అక్కడ టెన్షన్ వాతావరణం ఏర్పడింది. యర్రగొండపాలెంలోనూ టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట జరగగా, పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇక కడప జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి సహా పలువురు ముఖ్య నేతలను అరెస్ట్ చేసి అట్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్టేషన్‌కు చేరుకోవడంతో అక్కడ కూడా ఉద్రిక్తత నెలకొంది.

## మున్సిపల్ ఎన్నికల రీషెడ్యూల్..

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 100 పట్టణ స్థానిక సంస్థలకు నవంబర్ 1న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటీవల నామినేషన్ల పర్వంలో వివాదాలు తలెత్తిన నేపథ్యంలో కడప, తిరుపతి కార్పొరేషన్లతో పాటు రాజంపేట, మైదుకూరు మున్సిపాలిటీలలోని కొన్ని వార్డులకు సంబంధించి తిరిగి నామినేషన్లు స్వీకరించాలని ఈసీ నిర్ణయించింది. ఈ నాలుగు పట్టణాల పరిధిలో అక్టోబర్ 23, 24 తేదీల్లో మళ్లీ నామినేషన్లు స్వీకరించనున్నట్లు పునేఠా తెలిపారు. అక్టోబర్ 25న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి, అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారని వివరించారు. తిరిగి నామినేషన్లకు అవకాశం కల్పించిన వార్డుల వివరాలను కూడా ఈసీ వెల్లడించింది. దీని ప్రకారం కడప కార్పొరేషన్‌లో 11 వార్డులు, తిరుపతి కార్పొరేషన్‌లో 18 వార్డులు, రాజంపేట మున్సిపాలిటీలో 11 వార్డులు, మైదుకూరు మున్సిపాలిటీలో 32 వార్డులకు ఈ ప్రక్రియ వర్తించనుంది. ఈ షెడ్యూల్ విడుదలతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు.

-మొదటిపేజీ తరువాయి

అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యం ప్రదర్శిస్తున్నారని జగన్ ప్రశంసించారు. "క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలపై ఆధారాల సేకరణ చాలా అవసరం. పటిష్ఠ ఆధారాలను కోర్టుల ముందు ఉంచడం ద్వారా న్యాయపోరాటం చేద్దాం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేద్దాం" అని జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## యాంటీ బీజేపీ స్టాండ్ తో వైసీపీ

**విశాఖపట్టణం :** వైసీపీ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో గళం విప్పనుందని తెలుస్తోంది. వైసీపీ ధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం రేపుతున్నాయి. తాము కేంద్ర ఎన్నికల కమిషన్ నియామకంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతిచ్చి తప్పు చేశామని జగన్ చెప్పడాన్ని బట్టి ఇక ఢిల్లీపై పోరుకు జగన్ సిద్ధమయినట్లు కనిపిస్తుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్డీయే నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి గతంలో కొన్ని బిల్లుల విషయంలో మద్దతు ఇవ్వడంపై విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆయన నేరుగా బీజేపీకి క్షమాపణలు చెప్పలేదు, కానీ కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు-2023 విషయంలో నాడు ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి పెద్ద తప్పు చేశామని వ్యాఖ్యానించారు. దీంతో వైసీపీకి, బీజేపీకి ఇప్పుడు మరింత దూరం పెరిగిందని చెప్పొచ్చు. పార్టీ 2024 ఎన్నికలలో ఓటమి పాలయినా జగన్ పార్టీ బీజేపీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బిల్లుకు మద్దతిచ్చింది. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక సవరణ బిల్లుకు తాము మద్దతు ఇవ్వడం పొరపాటని జగన్ అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ని నియామక కమిటీ నుంచి తొలగించి, ఆ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారు. దీనికి వైఎస్సార్‌సీపీ మద్దతు ప్రకటించింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై, ఓటర్ల జాబితాల సవరణపై దేశవ్యాప్తంగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జగన్ స్పందించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ప్రజల్లో నమ్మకం కలగాలంటే మళ్లీ పాత నియామక పద్ధతినే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కమిటీలో ఉండేలా పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.తాము గతంలో కేంద్రానికి కేవలం అంశాల వారీగా మాత్రమే మద్దతు ఇచ్చామని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందని వైసీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు.... అయితే జగన్ కాంగ్రెస్ నేతృత్వం వహిస్తున్న ఇండియా కూటమిలో భాగస్వామిగా మారతారని మాత్రం అనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే కాంగ్రెస్ జగన్ కు ప్రధాన శత్రువు. అందుకే దానికి దూరంగా ఉండే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. అలాగని బీజేపీకి కూడా దగ్గరయ్యే ఛాన్సులు లేవు. ప్రస్తుతం పార్లమెంటులో ఏదైనా కీలకమైన బిల్లుల విషయంలో జగన్ పార్టీ ఇటు మద్దతు, అటు వ్యతిరేకత తెలపకుండా వాకౌట్ చేసే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరొకవైపు తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ బీజేపీ, కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తృతీయ కూటమిని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉంది. అందులో భాగంగా జగన్ తో డీఎంకే నేతలు సంప్రదింపులు జరిపితే కొంత వరకూ ఆ కూటమిలో చేరే అవకాశముంది. మొత్తం మీద జగన్ దారి ఎటన్నది రాజకీయంగా చర్చనీయాంశమైంది. రానున్న కాలంలో దీనిపై పూర్తి స్థాయిలో క్లారిటీ రానుంది.రాజకీయా

## వైసీపీ 'సెల్ఫ్ గోల్' వ్యూహం !

**విజయవాడ :** విజయవాడ మేయర్ ఎన్నికల పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహం ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉంది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో ఎలాగైనా చిచ్చు పెట్టాలనే కుతంత్రంతో.. ఎన్నికల బరిలో ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకి వైసీపీ సోషల్ మీడియా, ద్వితీయ శ్రేణి నేతలు పరోక్షంగా పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఎన్నికను ఎప్పటిలాగే పాత సామాజిక సమీకరణాలైన కమ్మ వర్సెస్ కాపు పోరుగా మార్చేయాలని చూస్తూ, ప్రధాన పోటీ వంగవీటి వర్సెస్ ఏబీవీ అన్నట్లుగా ఒక కృత్రిమ వాతావరణాన్ని సృష్టించేందుకు తాపత్రయపడుతున్నారు. కూటమి ఐక్యతను దెబ్బతీసి, కాపు-కమ్మ ఓట్లను చీల్చడం ద్వారా కూటమిలో రాజకీయ అగాధాన్ని సృష్టించాలనే కుయుక్తితోనే వైసీపీ ఈ పరోక్ష ప్రచారానికి తెరతీసింది.ఈ వికృత రాజకీయం నడుపుతున్న క్రమంలో వైసీపీ నాయకత్వం ఒక కీలకమైన ప్రాథమిక వాస్తవాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. బరిలో స్వయంగా తమ పార్టీ తరఫున అధికారిక అభ్యర్థి ఒకరు పోటీలో ఉన్నారన్న సంగతినే తాడేపల్లి వర్గాలు గాలికొదిలేశాయి. సొంత అభ్యర్థి గెలుపు కోసం వ్యూహాలు రచించి, క్షేత్రస్థాయిలో పార్టీ ఓటర్లను ఏకం చేయాల్సిన వైసీపీ.. ప్రత్యర్థి కూటమిని దెబ్బకొట్టే ఏకైక అజెండాతో స్వతంత్రంగా బరిలో ఉన్న ఏబీవీని భుజానకెత్తుకోవడం వారి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావుపై తప్పుడు కేసులు బనాయించి, నిరంతరం వేధించిన వైసీపీ నేతలే.. నేడు రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనకు అనుకూలంగా నెరేటివ్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు.క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. వైసీపీ పన్నిన ఈ వల చివరకు వారికే ఉచ్చుగా మారే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కూటమి వర్గాల్లో కమ్మ, కాపు సామాజిక వర్గాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లంతా పూర్తి సమన్వయంతో కూటమి అభ్యర్థి వంగవీటి వెంటే ఏకతాటిపై నిలబడుతున్నారు.

# 31వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాం!



**ఇంటింటా ప్రచారంలో దూసుకెళ్తున్న వైసీపీ అభ్యర్థి గుజ్జల సావిత్రమ్మ**

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: గుజ్జల బొమ్మన్న**

**ధర్మవరం,అక్టోబర్ 22 (పెన్ సత్తా )**శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీలోని 31వ వార్డు వైసీపీ అభ్యర్థి గుజ్జల సావిత్రమ్మ ఇంటింటా ప్రచారంతో దూసుకెళ్తున్నారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ ఓటర్లను నేరుగా కలుసుకుని, తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

వార్డు అభివృద్ధే లక్ష్యం..ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం!

ఎన్నికల ప్రచారంలో భాగంగా గుజ్జల సావిత్రమ్మతో పాటు ఆమె కుటుంబ సభ్యులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలుస్తూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.ప్రజల ఆదరాభిమానాలతో విజయం సాధించి 31వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని సావిత్రమ్మ భర్త గుజ్జల బొమ్మన్న తెలిపారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని పేర్కొంటూ,ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గుజ్జల సావిత్రమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

**ఇంటింటా ప్రచారానికి ప్రజల స్పందన**

31వ వార్డులో కొనసాగుతున్న ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని గుజ్జల బొమ్మన్న ధీమా వ్యక్తం చేశారు.

# 40వ వార్డులో ప్రచారంలో దూసుకెళ్తున్న టీడీపీ అభ్యర్థి నర్రావుల ఆదినారాయణ



**పరిటాల శ్రీరామ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.. 40వ వార్డులో విజయం సాధిస్తా**

**ప్రజల ఆదరాభిమానాలే నా బలం..గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన టీడీపీ అభ్యర్థి**

**ధర్మవరం అక్టోబర్ 22 (పెన్ సత్తా )**శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 40వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి నర్రావుల ఆదినారాయణ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుస్తూ,వారి సమస్యలను తెలుసుకుంటూ, తనకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారు.

ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి నర్రావుల ఆదినారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం, ధర్మవరం టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ తనపై నమ్మకం ఉంచి కౌన్సిలర్ అభ్యర్థిగా బీ-ఫారం అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, 40వ వార్డులో తప్పకుండా విజయం సాధించి పరిటాల శ్రీరామ్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.

కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ,వార్డు ప్రజల ఆదరాభిమానాలు, టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎన్నికల్లో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ,వార్డు అభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

40వ వార్డులో ప్రజల మద్దతుతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్న నర్రావుల ఆదినారాయణ,తన గెలుపుపై ధీమాతో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటూ ఆయనకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మునిస్వామి, తమ్మిశెట్టి అమర్,పావగడశీనా, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాటా రమణ,దుస్స కిష్ట,నూరు,భాస్కర్,లక్ష్మణస్వామి,సంజీవరాయుడు,కాట అంజి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో ప్రచారంలో దూసుకెళ్తున్న బీజేపీ అభ్యర్థి రజియా బేగం



**కూటమి నాపై నమ్మకంతో అభ్యర్థిగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉంది: రజియా బేగం**

**ధర్మవరం,అక్టోబర్ 22 (పెన్ సత్తా)** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 16వ వార్డు బీజేపీ అభ్యర్థి రజియా బేగం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులో ఓటర్లను కలుసుకుంటూ తనకు మద్దతు తెలపాలని కోరుతున్నారు.

ఈ సందర్భంగా రజియా బేగం మాట్లాడుతూ, కూటమి తనపై నమ్మకంతో బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికల్లో విజయం సాధిస్తాననే ధీమా వ్యక్తం చేశారు.వార్డు ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధర్మవరం 35వ వార్డులో వైసీపీ అభ్యర్థి కోటిరెడ్డి ముమ్మర ప్రచారం



**ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్దతు కోరుతూ ప్రచారం..ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి**

**ధర్మవరం అక్టోబర్ 22 (పెన్ సత్తా)** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కోటిరెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని కోటిరెడ్డి తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 35వ వార్డు అభివృద్ధికి తనకు అవకాశం కల్పించాలని ఓటర్లను గెలిపించాలని కోరారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోటిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. వార్డులో విస్తృతంగా పర్యటిస్తూ తన ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.

# సమర శంఖారవం పూరించిన కూటమి అభ్యర్థి గవర సోమశేఖర్.





**గాజువాక, పెన్ సత్తా, అక్టోబర్ 22:** జీవీఎంసీ 102వ వార్డు కూటమి అభ్యర్థి గవర సోమశేఖర్ తొలిరోజు కొండయ్యవలస మరిడి మాంబ అమ్మవారికి తొలత ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని, కూటమి నాయకుల అభినందనలు నడుమ ప్రచారం ప్రారంభించారు. అనంతరం కొండయ్యవలస గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి గవర సోమశేఖర్ 102 వ వార్డుని జీవీఎంసీ వార్డులలో అభివృద్ధి ని మొదటి స్థానంలో నిలుపుతానని, ఉక్కు నిర్వాసిత గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనలో అగ్రగామి ప్రాధాన్యత ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఉక్కు నిర్వాసితులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, మీ సొంత బిడ్డలా ఆదరించాలని కోరారు. మొదటిరోజు ప్రచారంలో భాగంగా వేదపంతులు, డప్పులు వాయిద్యాల నడుమ ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో 102 వ వార్డు అభ్యర్థులుగా నామినేషన్ వేసిన మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, దాసరి త్రినాద్, ఏబీ ప్రసాద్, ఎదూరి రాజేష్, అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, స్థానిక టిడిపి నాయకులు బండారు చందు, వడ్డాది రాము, బిజెపి వార్డు అధ్యక్షులు కోసూరి తాతారావు, జనసేన నాయకులు రాజా రత్నం, పాముల వసంత, బుదిరెడ్డి అప్పారావు, సాలాపు అచ్చిబాబు, ఉక్కు నిర్వాసిత గ్రామాల ప్రజలు, మహిళలు, యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీటీసీ 1 స్థానానికి కూండ్రపు ప్రియదర్శిని నామినేషన్



**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 22:**స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పరవాడ ఎంపీటీసీ 1 స్థానానికి బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కూండ్రపు సోము నాయుడు సతీమణి కూండ్రపు ప్రియదర్శిని ఎన్డీఏ కూటమి బిజెపి పార్టీ తరపున గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా పరవాడ మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని, రిటర్నింగ్ అధికారికి విజయ్ ప్రకాష్, ఎంపీడీవో మల్లికార్జునరావుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. పరవాడ ఎంపీటీసీ 1 అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన కూండ్రపు ప్రియదర్శిని నామినేషన్ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు

**21వ వార్డు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి మొల్ల సమీరా భాను**
**గతంలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం.. వార్డు అభివృద్ధికి కృషి**

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మొల్ల సమీరా భాను రెండోసారి పోటీ చేసే అవకాశం దక్కించుకున్నారు. గతంలో వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసిన ఆమె మరోసారి కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని సమీరా భాను తెలిపారు. ఆమె భర్త మొల్ల ఉస్మాన్ బేగ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్నారు. ఆయన సైతం వార్డు ప్రజలతో కలిసి పనిచేస్తూ, ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు.

**గతంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత**

21వ వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గతంలో ప్రాధాన్యత ఇచ్చినట్లు సమీరా భాను తెలిపారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ప్రజలు నిత్యం ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి, వాటికి పరిష్కారం చూపే దిశగా పనిచేయడమే తన ఉద్దేశమని పేర్కొన్నారు.వార్డులో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు ప్రజల రోజువారీ జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె తెలిపారు. వీటిని మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యతగా భావిస్తున్నట్లు వివరించారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యం**

కౌన్సిలర్‌గా ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవడం ఎంతో ముఖ్యమని సమీరా భాను పేర్కొన్నారు. వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసే విధంగా అందరికీ అందుబాటులో ఉండాలన్నదే తన అభిమతమని వివరించారు.ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వార్డు అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించడం, వాటి అమలుకు కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, దశలవారీగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని వివరించారు.

**మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి**

వార్డు అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పనిచేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని సమీరా భాను పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యలు, రహదారుల అవసరాలు, పారిశుధ్యం తదితర అంశాలపై దృష్టి సారిస్తూ వార్డును మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, వార్డులో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని వివరించారు. వార్డు అభివృద్ధికి సంబంధించి ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతానని తెలిపారు.

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ధ్యేయం**

రాజకీయ పదవులు ప్రజలకు సేవ చేయడానికి ఒక అవకాశంగా భావించాలని సమీరా భాను పేర్కొన్నారు. ప్రజల



నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పనిచేయడం ముఖ్యమని తెలిపారు. వార్డులోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా తన వంతు కృషి చేస్తానని వివరించారు.దరెండోసారి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం రావడంతో వార్డు ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల కొనసాగింపు, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై మరింత దృష్టి సారించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని సమీరా భాను పేర్కొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు.. బొగ్గుల భాగ్యలక్ష్మి

**19వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి**
**బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో ఎన్నికల ప్రచారం**
**వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి**

ప్రజాసేవే లక్ష్యంగా, వార్డు అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పంతో బొగ్గుల భాగ్యలక్ష్మి రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఎన్నికల బరిలో నిలిచిన ఆమె, వార్డు ప్రజల ఆదరాభిమానాలతో పాటు వారి మద్దతును కోరుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అనుచరుడైన సూర్య రెడ్డి తల్లిగా బొగ్గుల భాగ్యలక్ష్మి రాజకీయంగా ప్రజలకు పరిచయమవుతున్నారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ఫాతిమా బీ, పట్టణ అధ్యక్షుడు మన్సూర్ మద్దతుతో ఆమె ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

**ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం**

వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయడం ప్రధాన లక్ష్యమని భాగ్యలక్ష్మి పేర్కొంటున్నారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యలు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ప్రజలకు అవసరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ,





వారి అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసే విధంగా అందుబాటులో ఉండటంతో పాటు, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

**పార్టీ నాయకుల మద్దతుతో ప్రచారం**

వైఎస్సార్‌సీపీ నాయకుల ఆశీస్సులు, పార్టీ శ్రేణుల సహకారంతో 19వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. వార్డు పరిధిలోని ప్రజలను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకుంటూ, తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రజల ఆదరణతో పాటు పార్టీ కార్యకర్తల సహకారంతో ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

**ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు ఓటర్లు తనకు మద్దతుగా నిలిచి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని బొగ్గుల భాగ్యలక్ష్మి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయడానికి, వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# ఏబీఎం పాలెంలో వైసీపీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడమే లక్ష్యం**
**రెండోసారి బరిలోకి 1వ వార్డు అభ్యర్థి కాటేపోగు చిన్న రాజు**

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఏబీఎం పాలెంలో 1, 2వ వార్డులకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కాటేపోగు చిన్న రాజు, బొల్లెద్దుల్లా రాధమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ఫాతిమా బీ, పట్టణ అధ్యక్షులు మన్సూర్ మద్దతుతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను నేరుగా కలుసుకుని, వార్డుల్లోని సమస్యలను తెలుసుకుంటూ తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమని వివరిస్తున్నారు.

**రెండోసారి అవకాశం దక్కించుకున్న చిన్న రాజు**

1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాటేపోగు చిన్న రాజు గతంలో ఏబీఎం పాలెంలో చేసిన సేవలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డు అభివృద్ధికి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు, స్థానిక సమస్యల పరిష్కారానికి తాను చేసిన కృషిని ప్రజలకు తెలియజేస్తున్నారు. రెండోసారి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం రావడంతో, గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

**రాధమ్మ సైతం ముమ్మర ప్రచారం**

2వ వార్డు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి బొల్లెద్దుల్లా రాధమ్మ సైతం ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వివరిస్తున్నారు. ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి గెలిపించాలని



ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ఫాతిమా బీకి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని వైసీపీ నాయకులు ఓటర్లను కోరుతున్నారు.

## దువ్వూరు మండల జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కారపురెడ్డి లక్ష్మిదేవి నామినేషన్ దాఖలు



దువ్వూరు మండల జడ్పిటిసి అభ్యర్థి గా మదిరేపల్లె గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకుడు కారపురెడ్డి సంజీవరెడ్డి సతీమణి కారపురెడ్డి లక్ష్మిదేవి తెలుగుదేశం పార్టీ తరఫున గురువారం నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.

## గ్యాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి ఆర్. వసంతకుమారి ఇంటింటి ప్రచారం**



నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్. వసంతకుమారి, భర్త ఆర్. రవీంద్ర, వైష్ణవి కాలేజ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రజలను కలుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తన ఎన్నికల గుర్తు అయిన గ్యాస్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఓటర్లను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా గ్యాస్ గుర్తును గుర్తుంచుకుని, తనకు ఓటు వేసి గెలిపించాలని ఆర్. వసంతకుమారి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో అఖిలభారత తోకట క్షత్రియ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చట్ట మురళి, చౌడేశ్వరి దేవి సేవ సమితి అధ్యక్షుడు వీరనాల ప్రసాద్, బలపాల సత్యనారాయణ, శ్రీరాములు, వనకం శ్రీనివాసులు, పూజారి సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన బీసీ. ఇందిరారెడ్డి



బనగానపల్లె మండలం చెర్లోకొత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ధనియాల బాబయ్య గారి ఆహ్వానం మేరకు, వారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఈ సందర్భంగా ధనియాల బాబయ్య గారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఆకాంక్షించారు.

## మాలలు రాజకీయాల్లో చైతన్య వంతులు కావాలి దస్తగిరి




జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మాలలు రిజర్వేషన్ స్థానాల్లో కాకుండా జనరల్ స్థానాల్లో కూడా పోటీ చేయాలని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి పిలుపునిచ్చారు గురువారం నాడు బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంపీటీసీ సర్పంచ్ జడ్పిటిసి స్థానాలలో మాలలు అధికముగా ఉన్న గ్రామాలలో మండలాలలో పోటీచేయాలని పిలుపునిచ్చారు మాలలు ఏ రాజకీయ పార్టీలో ఉన్న చైతన్యవంతులు కావాలని కోరారు కూటమి ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని నామినేషన్ వేయకుండా అడ్డుకోవడం దారుణమని ఆరోపించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు జిల్లా కార్యదర్శి అంబాపురం పోలేకంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# యాంటీ బీజేపీ స్టాండ్ తో వైసీపీ



**విశాఖపట్టణం అక్టోబరు 22, :**
వైసీపీ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో గళం విప్పనుందని తెలుస్తోంది. వైసీపీ ధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం రేపుతున్నాయి. తాము కేంద్ర ఎన్నికల కమిషన్ నియామకంలో ఎన్డీఏప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతిచ్చి తప్పు చేశామని జగన్ చెప్పడాన్ని బట్టి ఇక ఢిల్లీపై పోరుకు జగన్ సిద్ధమయినట్లు కనిపిస్తుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్డీయే నేతృత్వంలోని బీజేపీప్రభుత్వానికి గతంలో కొన్ని బిల్లుల విషయంలో మద్దతు ఇవ్వడంపై విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆయన నేరుగా బీజేపీకి క్షమాపణలు చెప్పలేదు, కానీ కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకబిల్లు-2023 విషయంలో నాడు ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి పెద్ద తప్పు చేశామని వ్యాఖ్యానించారు. దీంతో వైసీపీకి, బీజేపీకి ఇప్పుడు మరింత దూరం పెరిగిందని చెప్పొచ్చు. పార్టీ 2024ఎన్నికలలో ఓటమి పాలయినా జగన్ పార్టీ బీజేపీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బిల్లుకు మద్దతిచ్చింది. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక సవరణ బిల్లుకు తాము మద్దతు ఇవ్వడం పొరపాటని జగన్ అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ని నియామక కమిటీ నుంచి తొలగించి, ఆ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారు. దీనికివైఎస్సార్‌సీపీ మద్దతు ప్రకటించింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై, ఓటర్ల జాబితాల సవరణపై దేశవ్యాప్తంగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జగన్ స్పందించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలపై
ప్రజల్లో నమ్మకం కలగాలంటే మళ్లీ పాత నియామక పద్ధతినే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కమిటీలో ఉండేలా పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.తాము గతంలో కేంద్రానికి కేవలం అంశాల వారీగామాత్రమే మద్దతు ఇచ్చామని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందని వైసీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు.... అయితే జగన్ కాంగ్రెస్‌నేతృత్వం వహిస్తున్న ఇండియా కూటమిలో భాగస్వామిగా మారతారని మాత్రం అనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే కాంగ్రెస్ జగన్ కు ప్రధాన శత్రువు. అందుకే దానికి దూరంగా ఉండే అవకాశాలే ఎక్కువఉన్నాయి. అలాగని బీజేపీకి కూడా దగ్గరయ్యే ఛాన్సులు లేవు. ప్రస్తుతం పార్లమెంటులో ఏదైనా కీలకమైన బిల్లుల విషయంలో జగన్ పార్టీ ఇటు మద్దతు, అటు వ్యతిరేకత తెలపకుండా వాకౌట్ చేసేఅవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరొకవైపు తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ బీజేపీ, కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తృతీయ కూటమిని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉంది. అందులో భాగంగా జగన్ తో డీఎంకే నేతలు సంప్రదింపులు జరిపితే కొంత వరకూ ఆ కూటమిలో చేరే అవకాశముంది. మొత్తం మీద జగన్ దారి ఎటన్నది రాజకీయంగా చర్చనీయాంశమైంది. రానున్న కాలంలో దీనిపై పూర్తి స్థాయిలో క్లారిటీ రానుంది.రాజకీయా

# వైసీపీ 'సెల్ఫ్ గోల్' వ్యూహం !

**విజయవాడ, అక్టోబరు 22, :**
విజయవాడ మేయర్ ఎన్నికల పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహం ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉంది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో ఎలాగైనా చిచ్చు పెట్టాలనే కుతంత్రంతో..ఎన్నికల బరిలో ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకి వైసీపీ సోషల్ మీడియా, ద్వితీయ శ్రేణి నేతలు పరోక్షంగా పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఎన్నికను ఎప్పటిలాగే పాత సామాజిక సమీకరణాలైన కమ్మ వర్సెస్ కాపు పోరుగా మార్చేయాలని చూస్తూ, ప్రధాన పోటీ వంగవీటి వర్సెస్ ఏబీవీ అన్నట్లుగా ఒక కృత్రిమ వాతావరణాన్ని సృష్టించేందుకు తాపత్రయపడుతున్నారు.కూటమి ఐక్యతను దెబ్బతీసి, కాపు-కమ్మ ఓట్లను చీల్చడం ద్వారా కూటమిలో రాజకీయ అగాధాన్ని సృష్టించాలనే కుయుక్తితోనే వైసీపీ ఈ పరోక్ష ప్రచారానికి తెరతీసింది.ఈ వికృత రాజకీయం నడుపుతున్న
క్రమంలో వైసీపీ నాయకత్వం ఒక కీలకమైన ప్రాథమిక వాస్తవాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. బరిలో స్వయంగా తమ పార్టీ తరపున అధికారిక అభ్యర్థి ఒకరు పోటీలో ఉన్నారన్న సంగతినే తాడేపల్లి వర్గాలుగాలికొదిలేశాయి. సొంత అభ్యర్థి గెలుపు కోసం వ్యూహాలు రచించి, క్షేత్రస్థాయిలో పార్టీ ఓటర్లను ఏకం చేయాల్సిన వైసీపీ.. ప్రత్యర్థి కూటమిని దెబ్బకొట్టే ఏకైక అజెండాతో స్వతంత్రంగా బరిలో ఉన్న ఏబీవీనిభుజానకెత్తుకోవడం వారి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావుపై తప్పుడు కేసులు బనాయించి, నిరంతరం వేధించిన వైసీపీ నేతలే.. నేడు రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనకు అనుకూలంగా నెరేటివ్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు.క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. వైసీపీ పన్నిన ఈ వల చివరకు వారికేఉచ్చుగా మారే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కూటమి వర్గాల్లో కమ్మ, కాపు సామాజిక వర్గాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లంతా పూర్తి సమన్వయంతో కూటమి అభ్యర్థి వంగవీటి వెంటే ఏకతాటిపై నిలబడుతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ఓటు బ్యాంకు అత్యంత పటిష్టంగా ఉండటంతో.. ఎంతటి కుల రాజకీయాలు రేపినా కూటమి ఓట్లలో చీలిక తెచ్చే అవకాశమే లేదనితేలిపోయింది. కానీ, వైసీపీ చేస్తున్న పరోక్ష ప్రచారం వల్ల ఆ పార్టీకి చెందిన సంప్రదాయ ఓటర్లు, క్యాడర్ తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.సొంత పార్టీ నాయకత్వమే పరోక్షంగా ఏబీవీకి ప్రాధాన్యంఇస్తుండటంతో.. వైసీపీ అభ్యర్థిపై నమ్మకం కోల్పోయిన ఆ పార్టీ కేడర్, ద్వితీయ శ్రేణి ఓటర్లు వైసీపీని కాదని నేరుగా ఏబీవీ వైపు మళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంటే కూటమి ఓట్లను చీల్చాలనుకున్న వైసీపీ పన్నాగం బూమరాంగ్ అయి.. చివరకు వైసీపీ సొంత ఓటు బ్యాంకే ఏబీవీ ఖాతాలోకి వెళ్లి, ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కూడా గల్లంతయ్యే దుస్థితి దాపురిస్తోంది. కూటమి ఓట్లన్నీసంపూర్ణంగా వంగవీటికే దక్కనుండగా.. ఇటు వైసీపీ ఓట్లు రెండుగా చీలిపోయి, ఏబీవీకి దక్కే పరోక్ష మద్దతుతో వైసీపీ సొంత చేతులతోనే తన గొయ్యి తాను తవ్వుకుంటున్న సెల్ఫ్ గోల్ వ్యవహారంగా మారుతోంది.

# సిక్కోలులో విచిత్రం...టీడీపీ అభ్యర్దే..వైసీపీ మేయర్




**శ్రీకాకుళం, అక్టోబరు 22,**
శ్రీకాకుళం టీడీపీ నేత గుండా లక్ష్మి దేవి పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెకు గత ఎన్నికల్లో టిక్కెట్ నిరాకరించారు. కూటమి ప్రభుత్వంలో తను ఆశించిన ప్రాధాన్యత దక్కకపోవడం,పొత్తులో భాగంగా మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో అసంతృప్తికి గురయ్యారు. అదే సమయంలో వైసీపీ నుంచి ఆమెకు మేయర్ ఆఫర్ వచ్చింది. మేయర్ టిక్కెట్ ఇస్తామని ఆశపెట్టడంతో పార్టీమారాలని నిర్ణయించుకున్నారు.సుమారు 40 ఏళ్ల పాటు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయకత్వం వరకు టీడీపీ అభివృద్ధి కోసం తన కుటుంబం అంకితమై పనిచేసిందని, అలాంటి పార్టీని ఇప్పుడు వీడాల్సిరావడం ఎంతో బాధగా ఉందని గుండ లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త, దివంగత మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అడుగుజాడల్లో నడుస్తూ శ్రీకాకుళంలో పార్టీని కంటికి రెప్పలాకాపాడుకుంటూ వచ్చిన తనకు, కీలకమైన సమయంలో తగిన గుర్తింపు లభించలేదని ఆమె వాపోయారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన తమను కాదంటూ స్థానికంగా కొందరు వ్యూహాత్మకంగాఅణగదొక్కాలని చూశారని, ఈ అవమానాల భారాన్ని మోయలేకే పార్టీ వీడేందుకు సిద్ధమయ్యామని ఆమె తన సన్నిహితులు, అనుచరుల వద్ద ఆవేదన వెళ్లగక్కినట్లు తెలుస్తోంది.శ్రీకాకుళం మాజీ మంత్రి,వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు రంగంలోకి దిగి గుండ లక్ష్మీదేవిని పార్టీలోకి ఆహ్వానించడంతో పాటు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఆమెను బరిలో దింపేందుకు రంగం సిద్ధం
చేశారు. నగరంలో గుండ కుటుంబానికి ఉన్న బలమైన పట్టును, సామాజికవర్గ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల ఖర్చంతా పార్టీయే భరిస్తుందని హామీ ఇవ్వడంతో.. గుండ లక్ష్మీదేవి వైసీపీకండువా కప్పుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. త్వరలోనే ఆమె తన అనుచరులతో విస్తృత సమావేశం నిర్వహించి అధికారికంగా ఫ్యాన్ పార్టీ గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది.

**విజయనగరంలో దెబ్బకు సిక్కోలులో రీవెంజ్**

స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట ఉత్తరాంధ్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనును తమ పార్టీలో చేర్చుకోవడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి టీడీపీ షాకిచ్చింది. మజ్జి శ్రీను పార్టీ మారడం విజయనగరం జిల్లాలో వైసీపీకి గట్టి షాక్ అని చెప్పొచ్చు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఆయనకు అనుచరగణం ఉంది. మజ్జి శ్రీనుతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా టీడీపీలోకి వెళ్లారు. 2019 ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో జగన్ పార్టీ క్లీన్‌స్వీప్ చేయడంలో ఈయన కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరగానే ఆయనకు అరకు లోక్ సభ టీడీపీ అబ్జర్వర్‌గా బాధ్యతలుఅప్పగించారు.మజ్జి శ్రీనును చేర్చుకోవడం ద్వారా విజయనగరం జిల్లాలో వైసీపీని టీడీపీ దెబ్బకొడితే.. గుండ ఫ్యామిలీని తమవైపు తిప్పుకోవడం ద్వారా తెలుగుదేశం పార్టీకి శ్రీకాకుళంలో రివర్స్ షాక్
ఇవ్వడానికి వైసీపీ రెడీ అవుతోంది.శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి టీడీపీకి రాజీనామా చేసి.. వైసీపీలో చేరబోతున్నారు. తెలుగు దేశం పార్టీతో గుండ ఫ్యామిలీకి 40 ఏళ్ల అనుబంధం ఉంది.1982లో ఎన్టీఆర్ ఆహ్వానం మేరకు ఆమె భర్త గుండ అప్పల సూర్యనారాయణ టీడీపీలో చేరారు. అప్పల సూర్యనారాయణ వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మంత్రిగానూ పనిచేశారు. 1985, 1989, 1994, 1999ల్లో ఆయన శ్రీకాకుళం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2004, 2009 ఎన్నికల్లో ధర్మాన ప్రసాద రావు చేతిలో ఆయన ఓడిపోయారు.2014 ఎన్నికల్లో అప్పల సూర్యనారాయణ సతీమణి లక్ష్మీదేవి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో ఆమె ఓటమిపాలవగా.. 2024 ఎన్నికల్లో ఆమెకు టికెట్ కేటాయించలేదు. అప్పలసూర్యనారాయణ అనుచరుడిగా వ్యవహరించిన గోండు శంకర్‌కు టీడీపీ టికెట్ దక్కగా, ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు.2026 జనవరి 12న అప్పల సూర్యనారాయణ కన్నుమూశారు. శ్రీకాకుళంలో రెండు చోట్ల ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని తన కుమారులు చంద్రబాబు నాయుణ్ని కలిసి కోరారని.. పార్టీ అధినేత అంగీకరించినా, విగ్రహం ఏర్పాటు చేయనీయలేదని లక్ష్మీదేవి వాపోయారు. 40 ఏళ్లుగాపార్టీలో ఉంటున్న తమను అవమానాలకు గురి చేస్తున్నారని, తట్టుకోలేకే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆమె ప్రకటించారు.గుండ లక్ష్మీదేవి తన అనుచరులతో కలిసి వైఎస్సార్సీపీలోచేర బోతున్నారని ధర్మాన ప్రసాద రావు ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు. 50 వేల మంది అనుచరులతో ఆమె వైసీపీలోకి రాబోతున్నారన్నారు. గుండ లక్ష్మీదేవి ధర్మాన బ్రదర్స్‌కు వరుసకు సోదరిఅవుతారు. టీడీపీలో గుండ ఫ్యామిలీ అసంతృప్తితో ఉన్న విషయాన్ని గమనించిన ధర్మాన ఆమెను వైసీపీలోకి ఆహ్వానించారని తెలుస్తోంది. గుండ లక్ష్మీదేవి వైసీపీలో చేరితే ఆమెకు మేయర్ టికెట్ఇస్తామని.. ఖర్చు మొత్తం తామే భరిస్తామని ధర్మాన హామీ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కోర్టు కేసు కారణంగా శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడు జరగడం లేదు. అంతేకాదు 2029ఎన్నికల్లో ఆమె చిన్నకుమారుడు గుండ విశ్వనాథ్‌కు శ్రీకాకుళం ఎంపీ టికెట్ కూడా ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.శ్రీకాకుళం మేయర్ రేసులో వైసీపీ తరఫున గుండ లక్ష్మీదేవి నిలబడితే.. కూటమి అభ్యర్థికి గట్టిపోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళంలో గుండ ఫ్యామిలీకి మంచి పట్టు ఉంది. మరోవైపు స్థానిక సంస్థలఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల్లో భాగంగా శ్రీకాకుళం మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. టీడీపీ ఓటు బ్యాంక్ పూర్తిగా జనసేనకు బదిలీ అవుతుందా అనేది ఒక ప్రశ్న. అలాగే గుండ లక్ష్మీదేవివెంట ఆమె అనుచరగణం కూడా పార్టీ మారితే.. టీడీపీ ఓటు బ్యాంకుకు కూడా గండిపడుతుంది. ఈ రెండూ జనసేన అభ్యర్థికి పడే ఓట్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది.అంటే విజయనగరంలో వైసీపీకిటీడీపీ షాకిస్తే.. జగన్ పార్టీ దానికి శ్రీకాకుళం బదులు తీర్చుకోనుందన్నమాట. ఈ రెండు పార్టీల వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ఉత్తరాంధ్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అయితే ఈ పరిణామాలు శ్రీకాకుళం మేయర్‌గా పోటీ చేయనున్న జనసేనను టెన్షన్ పెట్టే అవకాశం ఉంది.

# సాయివర్షితకు ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు

**కడప, అక్టోబరు 22,**ఒక్క ఉద్యోగం సాధించడానికే కష్టపడుతున్న ఈ రోజుల్లో.. ఆ యువతి వరుసగా ఆరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. తొలి ప్రయత్నం సక్సెస్ కాకపోయినా మళ్లీ కష్టపడి చదివి అనుకున్నదిసాధించారు కడప జిల్లా పులివెందులకు చెందిన చిదిగే సాయి వర్షిత అనిలాదేవి, గురుదత్త దంపతుల రెండో కుమార్తె చిదిగే సాయి వర్షిత పులివెందులలో టెన్త్ వరకు చదివారు.. అనంతరం ఇంటర్మీడియట్
హైదరాబాద్ ఎన్టీఆర్ జూనియర్ కాలేజీలో పూర్తి చేశారు. అనంతరం విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య సెంట్రల్ లా యూనిర్శిటీలో చదివారు.. ఆమె న్యాయశాస్త్రంలో నాలుగు గోల్డ్ మెడల్స్‌సాధించారు.సాయి వర్షిత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యారు.. 2024లో మొదటిసారి స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పరీక్ష రాశారు. కానీ ప్రిలిమ్స్‌కు ఎంపికైనా మెయిన్స్‌లో సెలెక్ట్ కాలేదు. ఓటమి నుంచిపాఠాలు నేర్చుకుని మళ్లీ కష్టపడి చదివారు. ఆ వెంటనే సాయి వర్షితకు కేంద్ర న్యాయశాఖలో వరుసగా ఉద్యోగాలు వచ్చాయి. సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ కోఆపరేటివ్ ఆఫీసర్, జూనియర్ అకౌంటెంట్, టెక్నికల్ క్లర్క్ పోస్టులు దక్కాయి. సాయి వర్షిత అక్కడితో ఆగలేదు.. కేంద్రం ప్రభుత్వంలో ఇంకా మంచి ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివారు.సాయి వర్షిత ఎస్ఎస్‌సీ సీజీఎల్ పరీక్షకు ప్రిపేర్ అయ్యారు.. ఈ పోస్టులు మొత్తం 412 ఉంటే.. దేశవ్యాప్తంగా ఏకంగా 28లక్షల15వేల445 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 13.77 లక్షల మంది పరీక్షరాగాయ.. సాయి వర్షితకు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో రీసెర్చ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించారు. ఆమె ఈ నెల 19న బెంగళూరులో కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే నుంచి నియామక పత్రం అందుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యేవారు ముందుగా ఓ టారట్? పెట్టుకోవాలంటున్నారు సాయి వర్షిత. అన్ని అంశాలను పరిశీలించి.. సబ్జెక్టువారీగా చదవాలని సూచిస్తున్నారు. ఒక ప్రణాళిక ప్రకారం చదివితేఉద్యోగం సాధించొచ్చంటున్నారు. ఒకవేళ ఏదైనా వైఫల్యం ఎదురైతే సమీక్షించుకుని ముందుకు సాగాలంటున్నారు.

# దసరా రికార్డులు...18 లక్షల దర్శనాలు.. 36 లక్షల లడ్డూలు

**విజయవాడ, అక్టోబరు 22 :** విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయ్. దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం భారీగా భక్తులుతరలివచ్చారు. లడ్డూ ప్రసాదం విక్రయాల్లో సరికొత్త రికార్డును నమోదు చేశాయి. దుర్గమ్మ దర్శనార్థం వచ్చిన లక్షల మంది భక్తులకు ఎటువంటి కొరత రాకుండా దేవాదాయ శాఖ కమిషనర్ పర్యవేక్షణతోదేవస్థానం పకడ్బందీ ప్రణాళికతో లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచింది.ఉత్సవాలు ప్రారంభమైన అక్టోబర్ 11 నుంచి అక్టోబర్ 21 దసరా మరుసటి రోజువరకూ భక్తుల రద్దీ ఇలా ఉందిశరన్నవరాత్రిఉత్సవాల్లో భాగంగా 10 రోజులలో మొత్తం 15,05,359 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోగా.. అక్టోబర్ 21 రాత్రి 7 గంటల సమయానికి సుమారు 1,55,000 మంది భక్తులుదర్శనం చేసుకున్నారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 11 రోజుల్లో కనకదుర్గమ్మను దర్శించుకున్న భక్తుల సంఖ్య 18,60,359 కి చేరింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లలోపటిష్టమైన ఏర్పాట్లు, మంచినీరు, ప్రసాదం పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. భక్తులు దేవస్థాన నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా దర్శనాలు పూర్తి చేసుకుంటున్నారు.ఈ ఏడాది దసరాశరన్నవరాత్రి మహోత్సవాల్లో లడ్డూ ప్రసాదం విక్రయాల్లో సరికొత్త రికార్డు...10 రోజుల్లో రికార్డు స్థాయిలో 30,69,048 లడ్డూల విక్రయం జరిగింది. ఈ సంఖ్య గతేడాది కన్నా 7.49 లక్షలు అధికం.ఇక 12వ రోజైన సాయంత్రం 6:00 గంటల వరకు 5,08,676 లడ్డూలు విక్రయం జరిగింది. ఇప్పటివరకూ విక్రయించిన లడ్డూల సంఖ్య 35,77,724. భక్తుల రద్దీకి అనుగుణంగాఎలాంటి కొరత లేకుండా నిరంతరాయంగా లడ్డూ ప్రసాదం అందిస్తున్నారు దేవస్థానం అధికారులు.

## దేవరగట్టులో రక్తసిక్తమైన బన్నీ ఉత్సవం

దసరా తరువాత జరిగే దేవరగట్టు బన్నీ ఉత్సవాలు రక్తసిక్తంగా మారాయి. బన్నీ జైత్రయాత్రలో భక్తుల మధ్య కర్రల సమరం నడిచింది. రింగులు తొడిగిన కర్రలతో పరస్పరం దాడులు జరుపుకున్నారు. అల్లరిమూకలు గాల్లోకి కాగడాలు విసిరాయి. ఈ సారి ఉత్సవంలో 80 మందికి గాయాలు అయినట్లు పోలీసులు నిర్ధారించారు. అందులోఎనిమిది మంది పరిస్థితి విషమంగా వుంది

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం..
## నలుగురు భవాని భక్తులు మృతి

కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి వద్ద జాతీయ రహదారి-16పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.విజయనగరం జిల్లా నుంచి విజయవాడకు వెళ్తున్న భవాని మాలధారుల బస్సు , మరమత్తులకోపం నిలిచిపోయింది.టీ తాగేందుకు రోడ్డు పక్కకు వెళ్లిన భక్తులను స్కార్పియో కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి గాయాలు అయ్యాయి. మృతులంతావిజయనగరం జిల్లా డెంకాడ గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# యనమల ముందుజాగ్రత్త.. తప్పిన పెను ప్రమాదం

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఛాతీలో అసౌకర్యంగా ఉండటంతో గురువారం ఉదయం కాకినాడ ట్రస్ట్ ఆస్పత్రిలో ఆయన చేరారు. పరిస్థితిని గమనించిన వైద్యులు సత్వరమే వైద్యం అందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని చెబుతున్నారు. అయితే 48 గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే ఉండాలని చెబుతుండటంతో యనమల అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే తన ఆరోగ్య సమస్యను గుర్తించి సకాలంలో ఆసుపత్రికి రావడం వల్ల యనమలకు ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. ఆస్పత్రిలో చేరిన వెంటనే యాంజియోగ్రామ్ నిర్వహించామని, అనంతరం పరిస్థితిని బట్టి యాంజియోప్లాస్టీ చేశామని యనమలకు వైద్యం చేసిన డాక్టర్ రామకృష్ణ మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, గుండె సంబంధిత చికిత్స కావడంతో మరో 48 గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. చాతీఁటటఅఘ్రీ ×త్వశ్రీఅస్త్రవఅవ బంవంగుండె రక్తనాళాల్లో (కరోనరీ ఆర్టరీస్) పూడికలు లేదా బ్లాక్‌లు ఏమైనా ఉన్నాయో లేదో పరిశీలించడానికి చేసే వైద్య పరీక్షనే యాంజియోగ్రామ్ అంటారు. గుండె నొప్పులు, ఛాతిలో అసౌకర్యం లేదా గుండె సంబంధిత సమస్యల లక్షణాలు ఉన్నప్పుడు రక్తనాళాల పరిస్థితిని స్పష్టంగా తెలుసుకోవడానికి ఈ పరీక్ష సహాయపడుతుంది. ఎక్స్-రే టెక్నాలజీ, ప్రత్యేక డై సాయంతో గుండె నరాల్లో రక్తప్రసరణ ఎలా ఉందో డాక్టర్లు ఈ పరీక్ష ద్వారా గుర్తిస్తారు. ఇక యాంజియోగ్రామ్ పరీక్షలో రక్తనాళాల్లో అడ్డంకులు లేదా పూడికలు ఉన్నట్లు తేలితే, వాటిని తొలగించి రక్తప్రసరణను పునరుద్ధరించడానికి యాంజియోప్లాస్టీ చేస్తారు. గుండెపోటు రాకుండా నివారించడానికి లేదా రక్తనాళాల్లోని పూడికలను సరిచేసి గుండెకు సక్రమంగా రక్తం అందేలా చేయడానికి ఈ చికిత్స అత్యంత కీలకం.
ఎటువంటి గుండె సమస్యలైనా సకాలంలో గుర్తించి ఆసుపత్రికి వెళ్లడం ప్రాణాలను కాపాడుకోవడంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. యనమల రామకృష్ణుడు విషయంలోనూ అదే జరిగిందని చెబుతున్నారు. ముందస్తుగా లక్షణాలను గుర్తించి వెంటనే ఆసుపత్రిని ఆశ్రయించడం వల్ల వైద్యులు క్షణం కూడా ఆలస్యం చేయకుండా అవసరమైన పరీక్షలు నిర్వహించి, సకాలంలో యాంజియోప్లాస్టీ చేయగలిగారు. దీనివల్ల పెద్ద ప్రమాదం తప్పిందని, ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నారని వైద్యులు ధైర్యం చెప్పారు.వయసురీత్యా సీనియర్ సిటిజన్లు గుండె సంబంధిత సమస్యలు రాకుండా కొన్ని కీలకమైన ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం చాలా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా బీపీ, షుగర్, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్ వంటి సాధారణ పరీక్షలు చేయించుకోవడం, నూనె పదార్థాలు తగ్గించి పీచు పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం మంచిదని అంటున్నారు. అలాగే, వైద్యుల సలహా మేరకు తేలికపాటి నడక లేదా యోగా చేయడం, మానసిక ఒత్తిడికి దూరంగా ఉండటం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని చెబుతున్నారు. ఛాతిలో నొప్పి, ఆయాసం, గుండె దడ వంటి చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలి తప్ప ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ఈ పాపంలో ఎందుకు భాగమయ్యారు

రామమందిర విరాళాల చోరీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. 'బీజేపీ, ఆరెఎస్ఎస్, వీహెచ్‌పీ కాసప్నా, చందే కా మాల్ అప్నా' (విరాళాల నిధులను తమ సొంత ఆస్తిగా భావించడమే బీజేపీ, ఆరెస్సెస్, విశ్వహిందూ పరిషత్‌ల కల) అని ఎద్దేవా చేసింది. ఆలయ విరాళాల చోరీ జరిగి ఇన్ని రోజులు గడిచినా ఈ విషయంపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని, ఈ పాపంలో ఎందుకు భాగస్వాములయ్యారని ప్రశ్నించింది. రామమందిరంలో సమర్పించిన కానుకలు మాత్రమే చోరీకి గురికాలేదని, ఆలయ నిర్మాణం కోసం కోట్ల మందినుంచి సేకరించిన వేల కోట్ల రూపాయల విరాళాలు కూడా లూటీ అయ్యాయని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో ప్రశ్నల వర్షం కురిపించారు. "ప్రతిపక్షాలు పదేపదే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌లకు చెందిన వ్యక్తులపై ఆరోపణలు వచ్చినప్పటికీ, వారిపై ఇప్పటివరకూ ఎటువంటి విచారణ జరగలేదు. తప్పు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. మరోవిషయం ఏమిటంటే, కానుకలు సమర్పించకముందే విరాళాలు చోరీకి గురయ్యాయా? అనేది అసలు ప్రశ్న. ఇక, గతంలో అనుమానస్పదంగా జరిగిన భూములు కొనుగోళ్లపై కూడా ఎలాంటి స్పందన లేదు. 2021 మార్చి 18 సాయంత్రం 7:10 గంటలకు తివారీ, అన్సారీలు కుసుమ్ పాఠక్ అనే వ్యక్తి నుంచి రూ. 2 కోట్లకు



భూమిని కొనుగోలు చేశారు. సరిగ్గా ఐదు నిమిషాల తర్వాత, అంటే సాయంత్రం 7:15 గంటలకు, అదే భూమిని ట్రస్టు తరఫున చంపత్ రాయ్ రూ. 18.5 కోట్లకు కొనుగోలు చేశారు. ఇది నిజం కాదా కేవలం అయిదు నిమిషాల వ్యవధిలో 825 శాతం ధర పెంచడమనేది స్పష్టమైన దోపిడీ. అసలు ఇది ఎలా సాధ్యమైంది ఈ రెండు రిజిస్ట్రేషన్ పత్రాలకు సాక్షులుగా అప్పటి బీజేపీ మేయర్ రిషికేష్ ఉపాధ్యాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రానే ఉన్నారు.

**'విచారణ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు'**

మరోవైపు, రామాలయ విరాళాల చోరీకి సంబంధించి 2021 నాటి విచారణ నివేదికను ఐదేళ్లు గడిచినా ఎందుకు బహిర్గతం చేయలేదని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఈ దొంగతనంపై జూన్ 4న రామమందిర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కి వీడియో అందినప్పటికీ, ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి 21 రోజులు ఎందుకు ఆలస్యం చేశారని అడిగారు. అలాగే భూ లావాదేవీలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) విచారణ ఫలితాలను ఎప్పుడు వెల్లడిస్తారని ఆయన నిలదీశారు.

**'విరాళాలు దొంగిలించేవారిని శిక్షించాల్సిన బాధ్యత దేశ పౌరులపైనే ఉంది'**

అంతకుముందు, ప్రధాని మోదీ, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై కూడా కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఆలయంలోని కానుకల పూర్తి లెక్కలను బహిరంగపరచాలని, బాధ్యులందరిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఏ అధికారిని కూడా జవాబుదారీతనం నుంచి తప్పించకూడదని తెలిపింది. విరాళాలు దొంగిలించేవారిని శిక్షించాల్సిన బాధ్యత దేశ పౌరులపైనే ఉందని పేర్కొంది. రామమందిర విరాళాల చోరీ విచారణలో రామమందిర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వంటి వారికి రక్షణ కల్పిస్తున్నారని కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్ ఆరోపించింది. ఈ విషయంపై ప్రధాని మోదీ మౌనం వహించడంపై విమర్శలు గుప్పించింది. విరాళాల చోరీకి సంబంధించి, సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగే నిష్పక్షపాత, పారదర్శక విచారణ మాత్రమే అసలు నిజాన్ని బయటపెట్టగలదని పేర్కొంది.

# మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం గర్వంగా ఉంది

భారత్‌తో తమ దేశానికి సానుకూల సంబంధాలు ఉన్నాయని, ఇరు దేశాల మధ్య ప్రయోజనాల సంఘర్షణకు తావులేదని పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీని తన స్నేహితుడిగా చెప్పుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. గురువారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ పోషిస్తున్న పాత్రను ప్రశంసించారు. వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు.

"భారత్ వంటి శక్తివంతమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచుకోవడం గర్వకారణం. గత 35 ఏళ్లలో భారత్, పోలాండ్ దేశాలు అపూర్వమైన ఆర్థిక విజయాన్ని, వేగవంతమైన వృద్ధిని సాధించాయి. భారత్? ప్రగతిని, పోలాండ్ ఆర్థిక పురోగతిని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో రాజకీయ అనిశ్చితి, అస్థిరత పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో అంతర్జాతీయ వేదికపై ప్రధాని మోదీ పోషిస్తున్న పాత్ర ఆశాజనంగా ఉంది. ప్రపంచ స్థాయిలో భారత్ ప్రాధాన్యం పెరుగుతుండటం మాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ఇక ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాలనే నిర్ణయం 2024 ఆగస్టులో మోదీ వార్సా పర్యటన సందర్భంగా తీసుకున్నాం. రెండు దేశాల మధ్య ప్రయోజనాల పరంగా విభేదాలు లేవు. చారిత్రకంగా విడదీసే సమస్యలు కూడా పెద్దగా లేవు. పరస్పర విశ్వాసం, ఉమ్మడి విలువలు, శాంతియుత మార్గాలపై నమ్మకమే తమ స్నేహానికి పునాది. పోలాండ్‌లో ప్రజాస్వామ్యం కోసం సాగిన



సాలిడారిటీ ఉద్యమం భారత్ అనుసరించిన అహింసా సంప్రదాయమే మాకు స్ఫూర్తినిచ్చింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఈ విలువల సారూప్యత భవిష్యత్తులో సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది"

**'యూరప్‌కు భారత్‌కు మధ్య వారధిగా పోలాండ్'**

యూరప్‌తో భారత్ సంబంధాల విస్తరణలో పోలాండ్ కీలక పాత్ర పోషించగలదని టస్క్ పేర్కొన్నారు. యూరప్‌లో, ముఖ్యంగా మధ్య, తూర్పు యూరప్ ప్రాంతంలో పోలాండ్ ఆర్థికంగా ఎదుగుతోందని చెప్పారు. యూరోపియన్ యూనియన్ పరిధిలో ఇరు దేశాల సహకారానికి సంబంధించిన అంశాలపై గతంలో జరిగిన చర్చలు సానుకూల ఫలితాలిచ్చాయని తెలిపారు. ఈ ప్రయత్నాలు భారత్-పోలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి బలమైన పునాది వేశాయని చెప్పారు. దీని ద్వారా భారత్, పోలాండ్‌తో పాటు యూరప్ కూడా ప్రయోజనం పొందుతుందని అభిప్రాయపడ్డారు. భారత్-పోలాండ్ సంబంధాల చరిత్రలో మార్చి 30వ తేదీకి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించినట్లు టస్క్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య తొలి చర్చలు, సంబంధాలకు సంబంధించిన వార్షిక సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజును 'భారత్-పోలాండ్ భాగస్వామ్య దినోత్సవం'గా గుర్తించనున్నట్లు తెలిపారు. జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపైనా భారత్, పోలాండ్ పరస్పరం సహకరించుకోవాలని టస్క్ ఆకాంక్షించారు. ఇరు దేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ సంక్షేమానికి దోహదపడేలా కలిసి పనిచేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఆర్థిక సంబంధాలే కీలకం**

భారత్- పోలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఆర్థిక సంబంధాలకు అత్యంత ప్రాధాన్యం ఉందని టస్క్ వివరించారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాలకు చెందిన కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తన వెంట పోలిష్ కంపెనీలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వచ్చారని, ఇరు దేశాల సంబంధాల చరిత్రలో ఇదొక కీలకమైన వ్యాపార పర్యటన అని పేర్కొన్నారు. బొగ్గు గ్యాసిఫికేషన్, నౌకానిర్మాణం వంటి రంగాలతో పాటు అంతరిక్ష పరిశ్రమ, డిజిటలైజేషన్, ఉపగ్రహ సాంకేతికత, ఆధునిక రక్షణ వ్యవస్థల్లో ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు వివరించారు. రక్షణ రంగంలో సాంకేతిక సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని టస్క్ అన్నారు. ముఖ్యంగా డ్రోన్లు, ఉపగ్రహాల అభివృద్ధి, వినియోగంలో ఇరు దేశాలు కలిసి పనిచేయవచ్చని తెలిపారు. ఇటీవలి పరిణామాల్లో తమ దేశ డ్రోన్లు ఉపయోగకరంగా నిలిచాయని పేర్కొంటూ, రాజకీయ ఉద్రిక్తతలు, సంక్షోభ సమయాల్లో ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు.

# 2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు

కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికి కూడా ఎన్నికల్లో విజయం సాధించదని పేర్కొన్నారు. చొరబాటుదారులను కాపాడటానికే ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. పంజాబ్ నుంచి ఆప్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తారని హెచ్చరించారు. యమునా నదిని శుభ్రపరిచేందుకు చేపట్టిన రూ. 8,941 కోట్ల ప్రాజెక్టులను అమిత్ షా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

"దశాబ్దాలుగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. ఈ ధోరణి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి రాకముందు నుంచే జరుగుతోంది. కానీ, మీరు(ప్రతిపక్షాలు) అనుసరిస్తున్న ఈ ప్రతికూల రాజకీయాలను చూస్తుంటే, 2030 నాటికి కూడా ఎన్నికల్లో గెలవలేరు. అంతేకాదు, కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే గెలుస్తుందో అక్కడ ఎన్నికల సంఘం బాగా పనిచేస్తుందని, ఎక్కడ ఓడిపోతే అక్కడ ఈసీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.



అసలు విషయం ఏమిటంటే, నిరసనలు, ఆందోళనలు చేయడం వల్ల సాధించేదేమీ లేదు. ఇక యమునా నది విషయానికొస్తే, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ పాలకులు మురుగునీటిని వదిలేయడంతోనే యమునా నది కలుషితంగా మారింది. కానీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం మురుగునీటి విడుదలను తగ్గించగలిగింది. యమునా నదికి పునరుజ్జీవం కల్పించిన తర్వాతే 2029 సార్వత్రిక ఎన్నికల కోసం ప్రజల మద్దతు కోరతాం."

**'ఇప్పటికే 40 శాతానికి పైగా ప్రయాణాన్ని పూర్తి చేశాం'**

దిల్లీలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడానికి గత ప్రభుత్వం ఏమీ చేయలేదని, కేవలం ఆందోళనలు, నిరసనల ద్వారానే రాజకీయాలు చేసిందని షా విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం భారీ ప్రక్షాళన చేపట్టామని అన్నారు. రాజధానిలో పేరుకుపోయిన చెత్త డంపింగ్ ప్రదేశాలను ఖాళీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని షా గుర్తు చేశారు. "దిల్లీలో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి నెలలోనే మోదీ ఒక కీలక సమావేశాన్ని నిర్వహించారు. యమునా నది శుద్ధికి సంబంధించిన తన దార్శనికతను ఆయన దిల్లీ ప్రభుత్వానికి, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. ఇంత తక్కువ వ్యవధిలోనే, ఈ లక్ష్య సాధన దిశగా మనం ఇప్పటికే 40 శాతానికి పైగా ప్రయాణాన్ని పూర్తి చేశాం. మురుగునీటి శుద్ధి, తాగునీటికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను కూడా కలిగి ఉన్న రూ.9,000 కోట్లకు పైగా విలువైన ఈ ప్రాజెక్టులు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇతర అధికారుల కృషి ఫలితంగా ఈ రోజు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొత్తగా ప్రారంభించిన కార్యక్రమాలు నది సమగ్ర పునరుజ్జీవనానికి వెన్నెముకగా నిలుస్తాయి. అలాగే నగర తాగునీటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయి" అని షా నొక్కి చెప్పారు. అంతకుముందు, నక్సలిజాన్ని రూపుమాపినట్లే దేశం నుంచి మాదకద్రవ్యాల మహమ్మారిని కూడా తరిమేస్తామని అమిత్‌షా స్పష్టం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. అన్ని రాష్ట్రాల పోలీసులు కలసికట్టుగా, రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.

## ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్ నిరసనలకు లింక్..
## ఫాక్స్ న్యూస్ రిపోర్ట్‌తో కాంగ్రెస్‌పై బీజేపీ ఫైర్

**ఫాక్స్ న్యూస్ కథనాన్ని ఉటంకిస్తూ కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్ర దాడి**

**ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్‌లోని నిరసనలకు సంబంధం ఉందన్న రిపోర్ట్**

**ఇది కాంగ్రెస్ 'ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర' అని ఆరోపణ**

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు, భారత్‌లో సీఈసీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనలకు మధ్య సంబంధం ఉందంటూ అమెరికన్ మీడియా సంస్థ 'ఫాక్స్ న్యూస్' ప్రచురించిన కథనాన్ని బీజేపీ ఈ సందర్భంగా ఉటంకించింది. ఇది కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ పన్నిన కుట్ర అని ఆరోపిస్తూ, రాహుల్ గాంధీ ద్రోహి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఫాక్స్ న్యూస్ డిజిటల్ నిర్వహించిన పరిశీలనలో, 13 దేశాలకు చెందిన 101 సంస్థలు ఈ నిరసనలను సమన్వయం చేస్తూ మద్దతు ఇస్తున్నట్లు తెలిసిందని సదరు కథనం పేర్కొంది. ఫ్రాన్స్‌లోని అశాంతికి, భారత్‌లో యువత నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలకు మధ్య అంతర్జాతీయ సంబంధాలు ఉన్నట్లు ఆరోపించింది. గురువారం ఈ నివేదికను ఆధారంగా చేసుకుని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మీడియా సమావేశంలో మాట్లాడారు. "ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశంలో అరాచకాన్ని, ద్రోహాన్ని ప్రోత్సహించే నమూనాను ప్రదర్శిస్తున్నారు. ఈ కుట్రలకు విదేశీ ఏజెన్సీలతో సంబంధాలు ఉన్నాయని నేటి నివేదిక బట్టబయలు చేసింది. కాబట్టి, ఈ ద్రోహుల నాయకుడు ఎవరు? అని ప్రశ్నించడంలో తప్పు లేదు" అని భాటియా ధ్వజమెత్తారు. దురదృష్టవశాత్తు మన ప్రతిపక్ష నేత బాధ్యతారాహిత్యంగా, అపరిపక్వంగా వ్యవహరిస్తున్నారని, లభిస్తున్న ఆధారాల ప్రకారం ఆయనను దేశద్రోహి లేదా మీర్ జాఫర్ అని పిలవడంలో అతిశయోక్తి లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఫాక్స్ న్యూస్ రిపోర్ట్ ప్రకారం 'రెడ్-గ్రీన్ ఎకోసిస్టమ్ ఆఫ్ ప్రొటెస్ట్' నడుస్తోందని, ఇందులో 'రెడ్' అంటే కమ్యూనిస్ట్ వర్గాలని, 'గ్రీన్' అంటే ఇస్లామిక్ వర్గాలని ఆయన వివరించారు.

## మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు ధరల పరిమితి..

తమిళనాడు ప్రభుత్వం మంత్రులు, శాసనసభ్యులకు కేటాయించే అధికారిక వాహనాల కొనుగోలుపై కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. మంత్రులు, ఇతర సీనియర్ ప్రజాప్రతినిధులకు రూ. 26 లక్షల వరకు, ఇతర ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షల వరకు గరిష్ఠ ధర పరిమితిని విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శాసనసభ్యుల ప్రయాణ భత్యం నిబంధనలను సవరిస్తూ కొత్త గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. నూతన నిబంధనల ప్రకారం.. మంత్రులతో పాటు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రతిపక్ష నాయకుడు, ప్రభుత్వ చీఫ్ విప్‌ల కోసం కొనుగోలు చేసే వాహనం ధర రూ. 26 లక్షలకు మించకూడదు. మిగతా ఎమ్మెల్యేలందరికీ ఈ పరిమితిని రూ. 15 లక్షలుగా నిర్ణయించారు. ఈ గరిష్ఠ ధరలోనే వాహనం ఎక్స్-షోరూమ్ ధర, పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మోటారు ఇన్సూరెన్స్ ప్రీమియంలు కలిసి ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే, ఏటా ఈ ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు కూడా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. వాహనాల కొనుగోలును కేంద్ర ప్రభుత్వానికి చెందిన "గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్" పోర్టల్ ద్వారానే చేపట్టాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కొనుగోలు చేసే వాహనాలు తప్పనిసరిగా భారత్ స్టేజ్-ఎ× ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. మంత్రులకు కేటాయించే వాహనాలను తమిళనాడు ప్రభుత్వం తన పేరుపైనే కొనుగోలు చేస్తుంది. స్పీకర్, ఇతర శాసనసభ్యుల వాహనాల కొనుగోలు ప్రక్రియను అసెంబ్లీ సచివాలయం పర్యవేక్షిస్తుంది. మంత్రులు తమ పదవీకాలం ముగిసినప్పుడు, అనర్హత వేటుకు గురైనప్పుడు లేదా ఇతర కారణాలతో పదవిని కోల్పోయినప్పుడు తమకు కేటాయించిన వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. స్పీకర్, ఇతర ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. అయితే, సాధారణ ఎమ్మెల్యేలు తమకు కేటాయించిన వాహనాల నిర్వహణ, మరమ్మతులు, ఇంధనం, డ్రైవర్ వేతనాల ఖర్చును వారికి చెల్లించే వాహన భత్యం నుంచే భరించాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధుల వాహన అర్హతలు, కొనుగోలు ప్రక్రియ, పరిపాలనా బాధ్యతలపై స్పష్టతనిస్తూ పబ్లిక్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఇ. సుందరవల్లి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు

తమ దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న తరుణంలో అండగా నిలిచిన భారత ప్రభుత్వానికి, భారత ప్రజలకు శ్రీలంక ప్రభుత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో పాల్గొన్న శ్రీలంక పరిశ్రమలు, వ్యవస్థాపక అభివృద్ధి శాఖ డిప్యూటీ మంత్రి చతురంగ అబేసింఘే ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో భారత్ తమకు వెన్నెముకగా నిలిచిందని ఆయన కొనియాడారు. 2022లో శ్రీలంకను చుట్టుముట్టిన తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని అబేసింఘే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో ఇంధనం, నిత్యావసరాల తీవ్ర కొరతతో పాటు ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటడం, విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటడంతో దేశం అల్లకల్లోల స్థితిని ఎదుర్కొందని వివరించారు. "ఆ కష్టకాలంలో మాకు తోడుగా నిలిచిన భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా ధన్యవాదాలు. మీరు అందించిన ఆర్థిక సహాయం సంక్షోభం నుంచి గట్టెక్కడానికి మాకు ఎంతగానో దోహదపడింది" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీలంక సంక్షోభం నుంచి పూర్తిగా కోలుకుందని, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అబేసింఘే తెలిపారు. రుణాల పునర్‌వ్యవస్థీకరణతో పాటు భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కీలక సంస్కరణలు ప్రవేశపెట్టామని వివరించారు. భవిష్యత్తులో రుణ చెల్లింపుల విషయంలో ఎటువంటి రిస్క్ ఉండదని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఇకపై దేశాన్ని స్థిరత్వం నుంచి వృద్ధి పథం వైపు నడిపిస్తామని, ఇందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వెల్లడించారు. 1990లలో భారత్ క్రమంగా తన మార్కెట్లను తెరిచిన విధానం తమకు ఒక ఆదర్శమని అభిప్రాయపడ్డారు. పారా-టారిఫ్‌లను తొలగించడం, మరిన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి చర్యలతో వృద్ధిని సాధిస్తామని చెప్పారు. 2019 నుంచి నిలిచిపోయిన అనేక ప్రాజెక్టులను ఇప్పుడు తిరిగి ప్రారంభిస్తున్నామని, రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో పారిశ్రామిక, ఆర్థిక మార్పుల కోసం ఇతర దేశాలతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామని అబేసింఘే స్పష్టం చేశారు.

## మచ్చర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయండి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఫోన్‌లో సంభాషించారు. భారత్?తో దీర్ఘకాలంగా కొనసాగుతున్న సంబంధాలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ, ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ప్రధాని



మోదీని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆహ్వానించారు. భారత పైలట్ స్మిత్ మచ్చర్‌తో కలిసి వేడుకల్లో జ్యోతి వెలిగించాలని కోరినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం నెతన్యాహు గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన, చిరకాల సంబంధాలను మోదీ ప్రశంసించినట్లు తెలిపారు. భారత ప్రధాని మోదీతో మాట్లాడటం సంతోషంగా ఉందని నెతన్యాహు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో భారత పైలట్ స్మిత్ మచ్చర్‌తో కలిసి జ్యోతి వెలిగించాలని మోదీని ఆహ్వానించినట్లు వివరించారు. ఈ ఆహ్వానానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారని నెతన్యాహు వెల్లడించారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్, ఇజ్రాయెల్ కలిసి పనిచేస్తున్నాయని మోదీ పేర్కొన్నట్లు తెలిపారు. భూమిపై మాత్రమే కాకుండా గగనతలంలోనూ ఇరు దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాయని మోదీ అభిప్రాయపడినట్లు నెతన్యాహు తన పోస్టులో వివరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నుంచి ఫోన్? కాల్? వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో సాధించిన వృద్ధిని ఇరు దేశాధినేతలు సమీక్షించినట్లు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా తమ నిబద్ధతను ఇరువురు నేతలు పునరుద్ఘాటించారని తెలిపారు. అలాగే పశ్చిమాసియా పరిణామాలపై కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పినట్లు పేర్కన్నారు.

**విమానంలో పైలట్‌పై దాడి**

సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లై దుబాయ్ విమానం ఎఫ్‌జెడ్1073లో ఈ ఘటన జరిగింది. విమాన కాక్‌పిట్‌లో సహ పైలట్ దాడి చేయడంతో భారతీయ పైలట్ స్మిత్ మచ్చర్ తీవ్రంగా గాయపడ్డారు. ఆ విమానంలో 27 మంది చిన్నారులు సహా మొత్తం 174 మంది ప్రయాణికులు ఉన్నారు. కాక్‌పిట్‌లో కత్తితో జరిగిన దాడిలో తీవ్ర గాయాలపాలైనప్పటికీ మచ్చర్ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు. కాక్‌పిట్ తలుపు తెరవగలిగారు. దీంతో విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది జోక్యం చేసుకుని దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలో అత్యవసరంగా దింపారు.

**ధైర్యసాహసాలకు ప్రశంసలు**

విమానంలో జరిగిన తీవ్ర పరిస్థితుల్లో మచ్చర్ వ్యవహరించిన తీరుపై భారత్, ఇజ్రాయెల్ ప్రధానులు గతంలో ప్రశంసలు కురిపించారు. ప్రయాణికుల భద్రతకు ముప్పు ఏర్పడిన సమయంలో ఆయన చూపిన ధైర్యాన్ని ఇద్దరు నేతలూ అభినందించారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించే అవకాశం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం మచ్చర్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే స్మిత్ మచ్చర్?కు ఇజ్రాయెల్ ప్రభుత్వం 'ప్రెసిడెన్షియల్ అవార్డ్ ఫర్ సివిలియన్ హీరోయిజం' పురస్కారాన్ని ప్రకటించింది. ఇది ఆ దేశ అత్యున్నత శౌర్య పురస్కారం.

**భారత్-ఇజ్రాయెల్ సంబంధాలకు మరో గుర్తింపు**

భారత్, ఇజ్రాయెల్ మధ్య రక్షణ, భద్రత, సాంకేతికత సహా పలు రంగాల్లో సహకారం కొనసాగుతోంది. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో పరస్పర సహకారం, భద్రతా అంశాలపై సమన్వయం ఇరు దేశాల సంబంధాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీకి నెతన్యాహు పంపిన ఆహ్వానం దౌత్యపరంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

RNI:APTEL/2023/87729

ఐడీబీఐ బ్యాంకులోని 60.72 శాతం వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్‌కు అమ్మేందుకు కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. షేరుకు రూ.81 చొప్పున మొత్తం రూ.52,878 కోట్లకు ఈ వాటా అమ్మకం జరగనుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 30.48 శాతం, ఎల్ఐసీ 30.24 శాతం వాటాలను విక్రయిస్తుంది. అమ్మకం పూర్తయిన తర్వాత ప్రభుత్వం వద్ద 15 శాతం, ఎల్ఐసీ వద్ద 19 శాతం వాటాలు మాత్రమే మిగులుతాయి. ఒక రకంగా ఇది లక్షల కోట్ల ప్రజా డిపాజిట్లపై నియంత్రణను ఒక విదేశీ సంస్థకు అప్పగించడమే. ఐడీబీఐ 1964లో పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పాటైన ప్రభుత్వ ఆర్థిక సంస్థ. దీర్ఘకాలిక రుణాల ద్వారా దేశ పరిశ్రమలకు ఆధారంగా నిలిచింది. సరళీకరణ విధానాల కాలంలో దీన్ని క్రమంగా వాణిజ్య బ్యాంకుగా మార్చారు. 2019లో ఎల్ఐసీ 51 శాతం వాటా తీసుకున్న తర్వాత ఐడీబీఐను ప్రైవేటు రంగ బ్యాంకుగా రిజర్వ్ బ్యాంక్ వర్గీకరించింది. ప్రభుత్వంతో పాటు, ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీ పెట్టుబడితో నడుస్తున్న ఐడీబీఐ ప్రైవేటు బ్యాంక్ ఎలా అవుతుంది? ప్రస్తుతం ఈ బ్యాంకులో కేంద్రం, ఎల్ఐసీ కలిపి 95 శాతం వాటా కలిగి ఉన్నా, నియంత్రణాధికారం మాత్రం ప్రభుత్వం చేతిలో లేదు. అమ్మకానికి దారి వేయడానికి చేసిన దశలవారీ మార్పులే నేటి ఈ పరిస్థితికి దారితీశాయనే అనుమానం సహజంగా కలుగుతుంది. ఒకప్పుడు ఐడీబీఐ మొండి బకాయిల భారంతో తీవ్ర సంక్షోభంలో పడింది. ఆ బ్యాంకును నిలబెట్టడానికి ప్రభుత్వం, ఎల్ఐసీ నుంచి భారీ మూలధనం వచ్చింది. ఎల్ఐసీ 2019లో రూ.21,624 కోట్లతో వాటా కొని, తర్వాత మరో రూ.4,743 కోట్లు పెట్టింది. ఇదంతా పాలసీదారుల సొమ్మే. కేంద్ర ప్రభుత్వం కూడా రూ.4,557 కోట్ల పన్ను చెల్లింపుదారుల ధనాన్ని పెట్టింది. ఇప్పుడు ఐడీబీఐ బ్యాంకు ఆర్థికంగా బలపడింది. లాభాలు పెరిగాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో లాభం రూ.2,115 కోట్లు. ప్రజల డబ్బుతో బ్యాంకును బాగుచేసి, అది లాభాల దారిలోకి వచ్చాక అమ్మేయడం అన్యాయం కాదా? ప్రజలు చేసిన పెట్టుబడి ఫలితాన్ని ప్రైవేటు, విదేశీ సంస్థకు అప్పగించడం కాక మరేమిటి? ప్రభుత్వం రెండు స్వతంత్ర వాల్యుయేషన్ సంస్థల అంచనాల ఆధారంగా షేరుకు రూ.75.99ను ప్రాథమిక విలువగా నిర్ణయించింది. ఫెయిర్‌ఫాక్స్ రూ.81 బిడ్ పెట్టడంతో అది ఆ విలువ కన్నా ఎక్కువేనని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, వాల్యుయేషన్ కాలంలో ఐడీబీఐ షేరు ధర రూ.61.01 నుంచి రూ.118.38 మధ్య హెచ్చుతగ్గులకు లోనైంది. అంటే షేరు ధర ఒక్కసారి రూ.118 దాటింది. అలాంటి పరిస్థితిలో రూ.81 ధర నిజంగా సరైనదేనా అనే సందేహం కలుగక మానదు.

ఈ బ్యాంకుకు దేశవ్యాప్తంగా విలువైన భూములు, భవనాలుఉన్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 50 ఎకరాల స్థలం ఉందని ఐడీబీఐ ఉద్యోగుల ఐక్యవేదిక చెబుతోంది. ఈ స్థిరాస్తుల నిజమైన మార్కెట్ విలువ పూర్తిగా లెక్కలోకి తీసుకున్నారో

## ఐడిబిఐ బ్యాంకు విక్రయం అన్యాయం

లేదో ప్రజలకు స్పష్టంగా తెలియాలి. 2003లో ఐడీబీఐ చట్టం తెచ్చినప్పుడు పార్లమెంటు స్థాయీ సంఘం ప్రభుత్వ వాటా 51 శాతం కంటే తగ్గకూడదని సూచించింది. అప్పటి ఆర్థికమంత్రి జస్వంత్ సింగ్ పార్లమెంట్‌లో ఆ మేరకు హామీ ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వ వాటా 15 శాతానికి పడిపోతోంది. అంటే ఆ హామీ నేరుగా ఉల్లంఘనకు గురవుతోంది. మరీ ముఖ్యంగా.. ప్రభుత్వం వద్ద మిగిలిన 15 శాతం వాటాను కూడా భవిష్యత్తులో ఓపెన్ మార్కెట్‌లో అమ్మేందుకు సీసీఈఏ అధికారాలు ఇచ్చింది. అంటే ఇది కేవలం నియంత్రణ మార్పు కాదు. ప్రభుత్వ ఉనికినే క్రమంగా తుడిచేయడానికి సిద్ధమయ్యారని అర్థం. ఫెయిర్‌ఫాక్స్‌కు ఇప్పటికే సీఎస్‌బీ బ్యాంకులో సుమారు 40 శాతం వాటా ఉంది. విలీనం జరిగితే రెండు వేర్వేరు సేవా నిబంధనలు కలిగిన ఉద్యోగులు ఒకే సంస్థలోకి వస్తారు. వేతనాలు, పింఛన్లు, పదోన్నతులు, సేవా షరతులు ఎలా ఉంటాయో ఇప్పటికీ స్పష్టంగా తెలియదు. సీఎస్‌బీ యాజమాన్యం బ్యాంకింగ్ పరిశ్రమ ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం గత పదేళ్లుగా జరిగిన రెండు వేతన సవరణలను అమలు చేయలేదు.

## సంపాదకీయం

న్యాయబద్ధమైన ఒప్పందాల అమలు కోసం ఉద్యోగులు నిరంతరం చేస్తున్న పోరాటాలను ఫెయిర్‌ఫాక్స్ యాజమాన్యం ఖాతరు చేయట్లేదు. అలాంటి అనుభవం ఐడీబీఐ ఉద్యోగులకు కూడా పునరావృతం కాదా? ఐడీబీఐలో వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వారిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన వారు, మహిళలు, దివ్యాంగులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ఈ బ్యాంకు ప్రభుత్వ రంగంలో ఉన్నంత వరకే రిజర్వేషన్ల రక్షణ ఉంటుంది. ప్రైవేటీకరణ తర్వాత కొత్త నియామకాల్లో ఆ అవకాశం శాశ్వతంగా పోతుంది. జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా? ఇది కేవలం ఉద్యోగుల విషయం మాత్రమే కాదు. రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుతున్న విధానమే ప్రశ్నార్థకం అవుతుంది. లాభం మాత్రమే లక్ష్యంగా ఉండే విదేశీ పెట్టుబడితో నడిచే ప్రైవేటు బ్యాంకు తక్కువ లాభాల శాఖలను, చిన్న రుణాలను నిర్లక్ష్యం చేసే ప్రమాదం ఉంది. ఐడీబీఐకి దేశవ్యాప్తంగా వేల శాఖలున్నాయి. లక్షలాది జన్‌ధన్ ఖాతాలు, బీమా, అటల్ పెన్షన్ ఖాతాలు ఈ బ్యాంకుపై ఆధారపడి ఉన్నాయి. రూ.3 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు ప్రధానంగా సామాన్య ప్రజలవే. వారు డబ్బు దాచింది ప్రభుత్వ అండ ఉందన్న నమ్మకంతోనే. డిపాజిటర్లు భయపడనవసరం లేదని ప్రభుత్వం చెబుతున్నది. కానీ అమ్మకం తర్వాత ఉద్యోగుల సేవా నిబంధనలు, రిజర్వేషన్లు, శాఖల నిర్వహణ, రుణ విధానాలపై చట్టబద్ధమైన హామీలు బహిరంగంగా ప్రకటించలేదు. మాటలతో సరిపెట్టకుండా రాతపూర్వక హామీలు ఇవ్వాలి. 'మేము, ఎల్ఐసీ వాటాదారులుగా కొనసాగుతాం' అని ప్రభుత్వం చెబుతోంది. కానీ 15, 19 శాతాల మైనారిటీ వాటాలతో బ్యాంకు విధానాలపై నియంత్రణ ఉండదు. అంతేకాదు, ఈ ఒప్పందం ఇంకా రిజర్వ్ బ్యాంక్ అనుమతులపై ఆధారపడి ఉంది. ఫెయిర్‌ఫాక్స్ 'ఫిట్ అండ్ ప్రాపర్' ప్రమాణాలకు, నియంత్రణ షరతులకు అనుగుణంగా ఉంటుందో లేదో తేలాల్సి ఉంది.



## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త!

హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రయాణం చేసేవారికి శుభవార్త. హైదరాబాద్ మెట్రోలో ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో రైళ్లు క్రిక్కిరిసిపోతున్నాయి. ఐటీ కారిడార్, ఎల్‌బీ నగర్ నుంచి మియాపూర్ వరకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన అధికారులు కొత్త కోచ్‌లను తీసుకురావాలని నిర్ణయించారు.ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలో 57 రైళ్లు నడుస్తున్నాయి. ప్రతి రైలులో మూడు కోచ్‌లు ఉన్నాయి. రోజుకు సుమారు 4.5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. కొన్ని రోజులు ఐదు లక్షలు దాటిన సందర్భాలూ ఉన్నాయి. ఈ రద్దీని తగ్గించేందుకు 60 అదనపు స్టాండర్డ్ గేజ్ కోచ్‌లను సమకూర్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ 60 కోచ్‌లతో 10 కొత్త రైళ్లను నడపవచ్చు. ప్రతి రైలు ఆరు కోచ్‌లతో ఉంటుంది. దీనివల్ల ప్రయాణికులకు ఎక్కువ సీట్లు అందుబాటులోకి వస్తాయి. నిలబడి ప్రయాణించాల్సిన ఇబ్బంది కొంతమేర తగ్గుతుంది. ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ డీఎంఆర్సీ అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానిస్తూ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. డిజైన్, తయారీ, సరఫరా, టెస్టింగ్, కమిషనింగ్‌తో పాటు 15 ఏళ్ల నిర్వహణ కూడా ఈ ఒప్పందంలో ఉంది. అంచనా వ్యయం రూ.923.62 కోట్లు. ఆసక్తి ఉన్న కంపెనీలు 2027 జనవరి 13 వరకు బిడ్లు దాఖలు చేయవచ్చు. సాంకేతిక బిడ్లు జనవరి 14న తెరవనున్నారు. అనంతరం కాంట్రాక్టర్‌ను ఎంపిక చేస్తారు. ఒప్పందం ప్రకారం డిజైన్ నుంచి కమిషనింగ్ వరకు 125 వారాలు పట్టే అవకాశం ఉంది.ఈ కొత్త కోచ్‌లు ప్రస్తుత ఫేజ్-1 నెట్‌వర్క్‌కు అదనపు సామర్థ్యం కల్పిస్తాయి. అదే సమయంలో మెట్రో విస్తరణ వైపు కూడా హైదరాబాద్ మెట్రో అడుగులు వేస్తోంది. ఫేజ్-2లో ఏడు కారిడార్లలో సుమారు 122.9 కిలోమీటర్ల పొడవున కొత్త లైన్లు ప్రతిపాదించారు. అంచనా వ్యయం రూ.38,595 కోట్లు. నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం, రాయదుర్గ్ నుంచి కోకాపేట్, ఎంజీబీఎస్ నుంచి చంద్రాయనగుట్ట ఓల్డ్ సిటీ, మియాపూర్ నుంచి పటాన్‌చెరు, ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వంటి మార్గాలు ఉన్నాయి. వీటితో పాటు విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ, జేబీఎస్ నుంచి మెడ్చల్, షామీర్‌పేట వంటి అదనపు కారిడార్లు కూడా ప్రతిపాదనలో ఉన్నాయి. ఈ విస్తరణ జరిగితే హైదరాబాద్ మెట్రో నెట్‌వర్క్ బాగా పెరుగుతుంది. మరోవైపు.. కొత్త కోచ్‌లు వచ్చాక ప్రయాణికులకు మరింత సౌకర్యం అందుతుంది. పీక్ అవర్స్‌లో రద్దీ తగ్గుతుంది. రైళ్ల ఫ్రీక్వెన్సీ పెంచే అవకాశం కూడా ఉంటుంది. మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రస్తుత రద్దీ దృష్ట్యా అవసరం.

# సీజేపీ వెనుక బీజేపీ?

## - అన్నామలై తీవ్ర విమర్శలు







ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నేతలపై పోలీసులు ఉక్కుపాదం మోపడాన్ని తప్పుబడుతూ బీజేపీ మాజీ నేత అన్నామలై తాజాగా కేంద్రాన్ని టార్గెట్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాని మోడీ 2011లో చేసిన వ్యాఖ్యల్ని ఆయనకు గుర్తు చేశారు. అప్పట్లో గుజరాత్ సీఎంగా ఉంటూ తన చేతులు కట్టేయకుండా ఉంటే ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం చేసేవాడినన్న మోడీ వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని అన్నామలై తెలిపారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో అవినీతికి వ్యతిరేకంగా శాంతియుతంగా సాగుతున్న ఉద్యమంపై పోలీసులు అణచివేత చర్యలకు దిగడంపై స్పందిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. కానీ ఇవాళ మిమ్మల్ని నిరవధికంగా జైలులో ఉంచవచ్చు, మీరు సమర్పించిన పూచీకత్తులను తిరస్కరించవచ్చు.. అంతేకాకుండా, నిరోధక పూచీకత్తులకు సంబంధించిన కేసులను విచారించే అధికారం కలిగిన స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, ఆశ్చర్యకరంగా, మిమ్మల్ని తన చుట్టూ తిప్పించుకోవచ్చు. ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియ ఉల్లంఘనను మీరు ప్రశ్నిస్తే, మీపై రకరకాల ముద్రలు వేస్తారు. మీరు విదేశీ ఏజెంట్ అని ఆరోపిస్తూ, అనేక విమర్శలు, దాడులకు దిగుతారంటూ బీజేపీ నేతలకు, ప్రధాని మోడీకి చురకలు అంటించారు. నీట్ నిరసనల సమయంలో ఆందోళనకారులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాను కోరినప్పటి నుంచి నిరంతరం విమర్శలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అయితే.. తమిళనాడులో క్షేత్రస్థాయిలోని సమస్యలపై దృష్టి పెట్టడం ముఖ్యమని భావించి, ఆ విమర్శలను పట్టించుకోలేదన్నారు. ఒక రకంగా చెప్పాలంటే, ఈ విమర్శలను తాను ఆస్వాదించానన్నారు. తాను నేను బీజేపీ బీ టీమ్‌నని, ధురంధర్‌గా తమిళనాడుకు పంపించబడ్డాననే ముద్రను అవి త్వరగా తొలగిస్తాయని భావించానన్నారు. నిన్న మీడియా సమావేశంలో సీజేపీ ఆందోళనకారులను ఢిల్లీ పోలీసులు నిర్బంధించిన తీరును తాను ప్రశ్నించినట్లు తెలిపారు.

ఊహించినట్లుగానే, నిన్నటి నుంచి మళ్లీ తనపై విమర్శలు మొదలయ్యాయన్నారు. బీజేపీలోని కొందరికి ఒక విషయం స్పష్టంగా చెప్పదలుచుకున్నానన్నారు. మీకు నచ్చిన విషయాలనే గుర్తుంచుకునే అలవాటు ఉన్నా, తాను 2026 జూన్ 5న బీజేపీని వీడానన్న విషయం మాత్రం స్పష్టంగా గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. తాను నిన్న చెప్పినట్లుగానే, సీజేపీ అనుసరించే వ్యూహాలతో ఏకీభవించకపోవచ్చని, వారి విధానాల్లో చాలా వరకు తప్పుదారి పట్టించే అంశాలు ఉన్నాయని కూడా తాను భావిస్తున్నట్లు అన్నామలై తెలిపారు. అయితే, తమకు ముఖ్యమైనదిగా అనిపించే అంశంపై వ్యతిరేకత వ్యక్తం చేయడానికి, వాదించడానికి లేదా నిరసన తెలపడానికి వారికి హక్కు ఉందా అని మీరు నన్ను అడిగితే? నా సమాధానం స్పష్టంగా అవును అన్నారు. అందుకే, కొంతమందికి అసౌకర్యం కలిగించినా సరే, ప్రజలు మళ్లీ ఈ ప్రశ్నలను అడగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇతర అంశాలను ప్రస్తావిస్తూ అసలు ప్రశ్నల నుంచి తప్పించుకునే బదులు, ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తే బాగుంటుందన్నారు. వీటిలో నిరసన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ సీజేపీ లేఖ సమర్పించిన తర్వాత, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన శాశ్వత ఆదేశాల ప్రకారం నిరసన స్థలంగా ఉన్న జంతర్ మంతర్‌ను నిరసనలకు అనుమతి లేని ప్రాంతంగా ఎలా మార్చారని ఆయన ప్రశ్నించారు.

అలాగే ఒక వ్యక్తిని నిరోధక నిర్బంధంలో ఉంచాలా వద్దా అనే విషయాన్ని నిర్ణయించే అధికారాన్ని ఏసీపీకి స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా ఇచ్చే వ్యవస్థను ఇంకా ఎంత కాలం కొనసాగిస్తామని నిలదీశారు. నిందితులుగా ఉన్న సీజేపీ సభ్యులపై ఢిల్లీ పోలీసులే ఫిర్యాదుదారులుగా ఉన్న కేసులో, అదే ఢిల్లీ పోలీసులకు చెందిన ఏసీపీ విచారణపై అధికారం చెలాయిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో నిర్ణయం ఏ వైపు మొగ్గు చూపుతుందో మీరే అర్థం చేసుకోవచ్చన్నారు. అలాగే అక్టోబర్ 13న జంతర్ మంతర్ నుంచి అరెస్టయిన వారి బెయిల్ విచారణకు అక్టోబర్ 19న స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, అంటే ఢిల్లీ పోలీసుల ఏసీబీ, ఉద్దేశపూర్వకంగా ఆలస్యంగా ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని చెబుతూ విచారణ నుంచి ఎందుకు తప్పుకున్నారన్నారు. ఇదేమైనా హాస్యాస్పదమైన విషయమా అని అడిగారు. ఎనిమిది పూచీకత్తులను ఎందుకు తిరస్కరించారని అడిగారు. పూచీకత్తు సమర్పించేందుకు వచ్చిన వ్యక్తిని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎందుకు క్రాస్ ఎగ్జామినేషన్‌కు గురి చేశారన్నారు. నీట్ ఆందోళనల్లో నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు పెల్లెట్ గన్‌లను ఉపయోగించడం లేదా నిరసనకారులపై ప్రామాణిక కార్యాచరణ విధానాలను ఉల్లంఘించడం వంటి ఘటనలపై ఏమైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్, ఆప్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో ఏ బీజేపీ కార్యకర్త కూడా పూచీకత్తు నిబంధనలను ఉల్లంఘించలేదా? బారికేడ్లను దాటి వెళ్లినప్పుడు, ఆదేశాలను ధిక్కరించినప్పుడు కూడా ఇదే ఢిల్లీ పోలీసులు విధుల్లో ఉన్నారని నేను భావిస్తున్నట్లు తెలిపారు. మరి అప్పట్లో వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇప్పటిలాగేనా?

కచ్చితంగా కాదన్నారు. దసరా వేడుకల్లో భాగంగా బొద్దింక దిష్టిబొమ్మను దహనం చేసిన దృశ్యాన్ని చూశానని, జాతీయ స్థాయిలో ఈ ఉచిత ప్రచారాన్ని ఎవరు కల్పిస్తున్నారో తెలుసుకోవడానికి ప్రయత్నించానన్నారు. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని, బీజేపీ ఎమ్మెల్యే అశోక్ గోయల్ నేతృత్వంలోనే ఈ కార్యక్రమం జరిగిందన్నారు. బీజేపీ సీజేపీని వ్యతిరేకిస్తోందా? లేక దానికి ఉచిత ప్రచారం కల్పిస్తోందా? సీజేపీని మరింత పెద్ద రాజకీయ శక్తిగా చూపించి, ప్రతిపక్ష ఓట్లు చీలిపోయేలా చేయాలని చూస్తోందా? ఇలాగే కొనసాగితే, సీజేపికి ఇంతకంటే మెరుగైన ప్రచార బృందం ఉండేది కాదన్నారు. దాని కోసం డబ్బులు చెల్లించినా ఇంత మంచి ప్రచారం లభించేది కాదేమో అన్నారు. ఇదే తరహాలో ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరసనను కూడా తాను ప్రశ్నించానన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నిజంగా ఏం చేసిందని అడిగానని, ప్రజాస్వామ్య సంస్థల్లోని కొంతమంది వ్యక్తులు తప్పులు చేసి ఉండవచ్చని, అందుకు మొత్తం సంస్థలన్నింటినీ నిందిస్తూ వాటిపై నల్ల సిరా చల్లినట్లుగా ముద్ర వేయవద్దని ప్రతిపక్షాలకు, సీజేపీకి సూచించానన్నారు. చివరిగా ఈ దేశద్రోహులనే ముద్ర వేయడం ఇక చాలించాలన్నారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉంటుందని, దేశంలోని అన్ని దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష పార్టీలకు నివేదించవన్నారు. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాల్లో, విదేశీ శత్రువులతో చేతులు కలిపి పనిచేసే భారతీయ పౌరులను గుర్తించేందుకు తగినంత మంది సిబ్బంది ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రతి నిరసనను, ప్రతి ప్రకటనను దేశవ్యతిరేక చర్యగా చిత్రీకరించడం, విదేశీ శక్తుల నిధులతోనే ఇవన్నీ జరుగుతున్నాయని ఆరోపించడం చూడటానికి నిజంగా విసుగ్గా, బోరింగ్‌గా ఉందన్నారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ, తన ప్రాధాన్యతను నిలబెట్టుకోవడానికి ఎప్పుడూ ఏదో ఒక శత్రువును సృష్టించుకుంటూనే ఉందని నాకు అనిపిస్తోంది. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఇది నిజంగా విచారకరమని అన్నామలై పేర్కొన్నారు.

# ఏపీ స్థానిక ఎన్నికల బరిలో ఎంఐఎం




ఏపీలో స్థానిక ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల వేళ చోటు చేసుకున్న ఘర్షణలు.. వైసీపీ పిటీషన్ లు.. సుప్రీం ఆదేశాలతో ఎన్నికలకు బ్రేక్ పడింది. ఎన్నికల తేదీలను రీ షెడ్యూల్ పైన కసరత్తు కొనసాగుతోంది. కాగా.. మున్సిపల్ బరిలో ఎంఐఎం పోటీకి దిగటం ఇప్పుడు రాజకీయంగా సంచలనంగా మారుతోంది. ఏపీలో ఎంఐఎం తమ పార్టీ విస్తరణకు సిద్దమైంది. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న ఎంఐఎం తాజాగా బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ ఎన్నికల్లోనూ పోటీ చేసింది. ఇప్పుడు ఏపీలో స్థానిక ఎన్నికల వేళ ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న ట్లు ప్రకటించింది. మొత్తం 21 చోట్ల ఎంఐఎం పోటీకి దిగింది. కడప మేయర్ అభ్యర్థిని బరిలో నిలిపింది. హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎంఐఎం నామినేషన్ దాఖలు చేసింది. అదే విధంగా కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల వారీగా ఎంఐఎం తన అభ్యర్థులను రంగంలోకి దించింది. ఇక్కడ కూటమి- వైసీపీ మధ్య గట్టి పోటీ నెలకొంది. కదిరి మున్సిపాలిటీలో ముస్లిం ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఎంఐఎం ఇక్కడ బరిలోకి దిగింది. కడప, కదిరితో పాటుగా నందమూరి బాలయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవికి కూడా ఎంఐఎం పోటీ పడుతోంది. ఇలా ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్న చోట పోటీ చేసి తన రాజకీయ బలాన్ని విస్తరించాలని ఎంఐఎం చూస్తోంది. ఎంఐఎం పోటీ చేసిన సీట్లు అన్నీ కూడా ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు కావటంతో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్?నయి. ఎంఐఎం బరిలో ఉంటే ఓట్ల చీలిక ఖాయమని అంటున్నారు.వైసీపీ అధినేత సొంత జిల్లా కడప మేయర్ పీఠం పై ఎంఐఎం గురి పెట్టింది. ఇక్కడ పెద్ద సంఖ్యలో ముస్లిం మైనారిటీల ఓట్లు ఉన్నాయి. దీంతో.. ఇప్పుడు ఎంఐఎం పోటీతో ఎవరి ఓట్లకు గండి పడుతుంది... ఎవరికి కలిసి వస్తుందనే రాజకీయ చర్చ ఆసక్తి కరంగా మారుతోంది.

# కివీస్‌తో తొలి టీ20 మ్యాచ్.. ఇండియాను గెలిపించిన నమన్ ధీర్, సంజూ శాంసన్

క్రైస్ట్‌చర్చ్: నమన్ ధీర్ స్టన్నింగ్ బ్యాటింగ్ చేశాడు. కేవలం 15 బంతుల్లోనే అతను 42 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 5 బౌండరీలు, రెండు సిక్సర్లు ఉన్నాయి. 280 స్ట్రయిక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేశాడు. దీంతో కివీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్(ట్గీజ×చీణ)లో.. టీమిండియా 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. 226 రన్స్ భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే విక్టరీ ఖాతాలో వేసుకుని అయిదు మ్యాచ్‌లో సిరీస్‌లో ఆధిక్యాన్ని సాధించింది. భారత ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆరంభంలో ఊచకోత కోశారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 93 రన్స్ జోడించారు. పవర్‌ప్లేలో సంజూ, అభిషేక్ .. బౌండరీలతో హోరెత్తించారు. అభిషేక్ 12 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో 29 రన్స్ చేశాడు. ఇక శాంసన్ 33 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 67 రన్స్ చేశాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అతను 28 బంతుల్లో 42 రన్స్ స్కోరు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 225 రన్స్ చేసింది. ఫిన్ అలెన్, గ్లెన్ ఫిలిప్స్ ఇద్దరూ విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. అల్లెన్ 24 బంతుల్లో 45, ఫిలిప్స్ 40 బంతుల్లో 82 రన్స్ చేశారు. టీ20ల్లో స్వదేశీ పిచ్‌పై కివీస్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. దాదాపు నాలుగేళ్లు ఇంటర్నేషనల్ క్రికెట్ దూరంగా






ఉన్న భువనేశ్వర్ కుమార్ ఈ మ్యాచ్‌లో ఆడాడు. అయితే భువీ అంతగా ఆకట్టుకోలేకపోయాడు. అతని ఖాతాలో వికెట్ పడలేదు. కివీస్ ఓపెనర్ టిమ్ సీఫర్ట్ 17 బంతుల్లో 24 రన్స్ చేశాడు. న్యూజిలాండ్ చివరి 30 బంతుల్లో 67 రన్స్ చేసింది. అర్షదీప్, అక్షర్, మయాంక్ యాదవ్‌లు చెరో ఒక వికెట్ తీసుకున్నారు.

## శ్రీలంక సంచలన విజయం.. 430 టార్గెట్ హాంఫట్

ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా రావాల్పిండి వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో శ్రీలంక సంచలన విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 430 పరుగుల భారీ లక్ష్యాన్ని శ్రీలంక చేధించి చరిత్ర సృష్టించింది. వన్డే క్రికెట్ హిస్టరీలోనే ఇది రెండో అత్యధిక విజయవంత రన్ చేజ్ కావడం విశేషం. అయితే శ్రీలంకకు మాత్రం ఇదే హైయిస్ట్ ఛేజింగ్.

### చెలరేగిన లంక బ్యాటర్లు

భారీ లక్ష్య చేధనలో ఆరంభంలోనే శ్రీలంకకు భారీ షాక్ తగిలింది. ఓపెనర్ కమిందు మెండిస్(18)తో పాటు కెప్టెన్ కుశాల్ మెండిస్(0) వరుస క్రమంలో పెవిలియన్‌కు చేరారు. ఈ సమయంలో మరో ఓపెనర్ అవిష్కా ఫెర్నాండో(97), యువ ఆటగాడు పవన్ రత్నాయకే(106 బంతుల్లో 130) ప్రత్యర్థి బౌలర్లపై ఎదురు దాడికి దిగారు. అవిష్కా ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ దాసున్ షనకా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 50 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్సర్లతో 97 పరుగులు చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. పవన్, శనక ఔటయ్యాక జట్టును నడిపించే బాధ్యతను జనిత్ లియానగే(27 బంతుల్లో 61) తీసుకున్నాడు. అయితే జోష్ టంగ్ వేసిన చివరి ఓవర్‌లో లంక విజయానికి కేవలం 8 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. దీంతో శ్రీలంక ఈజీగా విజయం సాధిస్తుందని అంతా భావించారు.



తొలి బంతికి లియానగే సింగిల్ తీసి దునిత్ వెల్లలాగేకు స్ట్రైక్ ఇచ్చాడు. అయితే వరుసగా శ్రీలంక రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో ఒక్కసారిగా మ్యాచ్ ఇంగ్లండ్ వైపు మలుపు తిరిగింది. క్రీజులోకి వచ్చిన అషితా ఫెర్నాండ్ సింగిల్ తీసి లియానగేకు స్ట్రైక్ ఇచ్చాడు. చివరి రెండు బంతుల్లో లంక విజయానికి 6 పరుగులు అవసరమవ్వగా.. లియానగే భారీ సిక్సర్ బాది జట్టుకు చారిత్రత్మక విజయాన్ని అందించాడు.

### బ్రూక్ డబుల్ సెంచరీ

అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 429 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ అద్భుతమైన డబుల్ సెంచరీతో చెలరేగాడు. ఓవరాల్‌గా 116 బంతులు ఎదుర్కొన్న బ్రూక్.. 21 ఫోర్లు, 10 సిక్సర్లతో 202 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు విల్ జాక్స్(66), జో రూట్(69), టామ్ బాంటన్(50) హాఫ్ సెంచరీలతో రాణించారు. అయినప్పటికి ఇంగ్లండ్ ఓడిపోవడంతో బ్రూక్ ద్విశతకం వృథా అయిపోయింది.

# స్పోర్ట్స్

## ఆస్ట్రేలియాను చిత్తు చేసిన సౌతాఫ్రికా




సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో ఇన్నింగ్స్ అండ్ 31 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం సాధించింది. దీంతో మూడు టెస్టు సిరీస్‌ను 1-1తో ప్రోటీస్ సమం చేసింది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా తమ తొలి ఇన్నింగ్స్‌ను 425/9 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా (179) వీరోచిత సెంచరీతో కదం తొక్కాడు. అతడితో పాటు మార్కో జాన్సెన్ కూడా 85 పరుగులతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ 5 వికెట్లతో సత్తాచాటాడు.

### కుప్పకూలిన ఆసీస్

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాను సఫారీ బౌలర్లు దెబ్బతీశారు. మార్కో జాన్సెన్ 5 వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ కేవలం 99 పరుగులకే ఆలౌటై ఫాలోఆన్ ఆడింది. రెండో ఇన్నింగ్స్(ఫాలో ఆన్)లో కూడా ఆసీస్ బ్యాటర్ల తీరు మారలేదు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (121) సెంచరీతో సత్తాచాటినప్పటికి, ఇతర బ్యాటర్ల నుంచి తగిన సహకారం లభించలేదు. స్కాట్ బోలాండ్(40), అలెక్స్ కారీ(37) కాస్త ఫర్వాలేదన్పించారు. ఫలితంగా ఆసీస్ ఫాలో ఆన్‌లో 295 పరుగులు చేసి ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలైంది. సెకెండ్ ఇన్నింగ్స్‌లో సఫారీ పేసర్లు కాగిసో రబాడా నాలుగు, వియాన్ ముల్డర్ మూడు వికెట్లతో చెలరేగారు. ఇరు జట్ల మధ్య సిరీస్ డిసైడర్ మూడో టెస్ట్ అక్టోబర్ 27 నుంచి కేప్‌టౌన్ వేదికగా ప్రారంభం కానుంది.

# మౌని రాయ్ కొత్త లుక్ చూసాక గుండె గల్లంతే!



అందాల నటి మౌనీ రాయ్ నిరంతరం తన ఇన్ స్టా పోస్టులతో యువహృదయాలను కొల్లగొడుతున్న సంగతి తెలిసిందే. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో సోషల్ మీడియాలో మరోసారి హల్‌చల్ చేశారు. ‐బా స్టోరియన్..బిసో.. బిసోవ్ ఎక్స్ అనే క్యాప్షన్‌తో మౌని షేర్ చేసిన ఫోటో క్షణాల్లోనే వైరల్‌గా మారింది. ఆకర్షణీయమైన లుక్‌తో ఉన్న ఈ ఫోటోను చూసి అభిమానులు, నెటిజన్లు లైకులు, గుండె గుర్తు ఎమోజీలతో కామెంట్ సెక్షన్‌ను ముంచెత్తారు. ఈ పోస్ట్‌కు ఆమె తోటి సెలబ్రిటీల నుంచి కూడా విశేష స్పందన లభించింది. ప్రముఖ నటులు అర్జున్ బిజ్లానీ, అనుషా దండేకర్, అషీమా వర్ధన్, ప్రముఖ స్టైలిస్ట్ అనుసోరు వంటి పరిశ్రమ స్నేహితులు ఫైర్, హార్ట్ ఎమోజీలను పోస్ట్ చేస్తూ ఆమె స్టైలింగ్- అందాన్ని ప్రశంసించారు. తోటి నటీనటులు, టెలివిజన్ ప్రముఖులు చూపిన ఈ ఆప్యాయత సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .మౌనీ రాయ్ అభిమానులు, ఫ్యాన్ పేజీలు ఆమెను ఎంతగానో అభినందిస్తూ కామెంట్లు చేశారు. చాలామంది -రాకుమారి (షెహజాదీ)-, -డిస్నీ ప్రిన్సెస్-.. -దివా- అని అభివర్ణించారు. మౌని కేశాలంకరణ, దుస్తుల ఎంపికను మెచ్చుకుంటూ నెటిజన్లు ఆమెను ఫ్యాషన్ ఐకాన్‌గా అభివర్ణించారు. ఈ పోస్ట్ తో మౌని రాయ్ కు ఉన్న అంతర్జాతీయ, ప్రాంతీయ ప్రజాదరణ మరోసారి నిరూపితమైంది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన శుభాకాంక్షలతో పాటు, సొంత రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌కు చెందిన అభిమానులు --సుభో శారదీయ-- అని బెంగాలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్లు చేశారు. భాషలు, సరిహద్దులతో సంబంధం లేకుండా మౌనీకి ఉన్న క్రేజ్‌కు ఇది నిదర్శనంగా నిలిచింది. మొత్తానికి ఒక్క పోస్ట్‌తో సోషల్ మీడియా వేదికగా ఈ స్థాయి స్పందన రావడం మౌనీ రాయ్ డిజిటల్ ఇంపాక్ట్ కి, స్టార్ డమ్‌కు అద్దం పడుతోంది. వెండితెరపైనే కాకుండా, సోషల్ మీడియాలోనూ తన విలక్షణమైన స్టైల్‌తో మిలియన్ల మంది అభిమానులను ఆకట్టుకుంటూ ఇంటర్నెట్ సెన్సేషన్‌గా కొనసాగుతున్నారు.





PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com